RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి , సంపుటి :02, సంచిక : 75 ఎడిటర్ : ఎడిటర్ : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు : 12, సోమవారం, 07 జులై -2025, వెల : 5/-

# ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు కొనుగోలుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి
- ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ : మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశు సం వర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశు వులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ సభ్యులకు అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో లబ్దిదారులను మిగతా 2లో..

## ఉద్యోగ అవకాశాలు లేవు, పదవి విరమణలే



- మెడీ నేతృత్వంలో అలీన విధానానికి తిలోదకాలు
- సిపిఐ నగర మహాసభలో భాగం హేమంతరావు
- సిపిఐ జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించిన పువ్వాడ
- జెడ్పి సెంటర్ నుంచి భారీ ప్రదర్శన

మిగతా 2లో..

## కేసీఆర్ పాలనలో వ్యవసాయం ప్రగతిపథంలో దూసుకెళ్లింది: హరీశ్‌రావు



గత పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం విప్లవాత్మక మార్పులు సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ అమలు చేసిన పలు కార్యక్రమాలు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్లిందని తెలిపారు. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా అది మాత్రం వాస్తవమని చెప్పారు. ఈ మేరకు రైతు సంక్షేమానికి కేసీఆర్ తీసుకున్న ప్రధాన చర్యలను ట్విట్టర్(ఎక్స్) వేదికగా హరీశ్‌రావు వివరించారు.

## కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

### రైతుకు బస్తా ఎరువు ఇవ్వలేని స్థితి ఎందుకుంది

మీరు అడిగినట్టు ఆధార్ కార్డులు ఇచ్చినా, రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఎందుకుందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకుందో రైతులకు వివరించాలని డిమాండ్ చేశారు. 266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు 325 ఎలా అయ్యిందో రైతులకే కాదు రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలన్నారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తుంది ఎవరని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరత ఎవరి వల్ల ఏర్పడుతుందో, ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మేతన్నలు ఎవరో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## హస్తం పాలనలోనే 'స్థానికం' ఆలస్యం

- స్థానిక ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం
- ఏండ్లకేండ్లు ఎన్నికలు నిలిపేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు
- మూడోసారి చరిత్ర పునరావృతం
- 1992-96, 2011-2014 కాలంలో స్థానిక ఎన్నికలు జరపలే
- 2024 ఫిబ్రవరి నుంచి జాప్యం
- హైకోర్టు మొట్టికాయలు వేసినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజాస్వామ్యానికి తిలోదకాలు ఇస్తున్నదని సర్కార్‌పై విమర్శలు



హైదరాబాద్, జులై 6 : స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో తీవ్రజాప్యం చేయడం కాంగ్రెస్ పాలకులకు పరిపాటిగా మారింది. కాంగ్రెస్ పాలనలోనే స్థానిక ఎన్నికలకు ఇలా ఏండ్లకేండ్లు బ్రేకులు పడటం సహజంగా మారింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు తీరినా ఎన్నికల నిర్వహణలో జాప్యం చేయడం ఆ పార్టీ పాలనలో ఇది మూడోసారి కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ హయాంలోనే 1992-1996 వరకు, 2011-2014 వరకు స్థానిక ఎన్నికలను నిర్వహించడంలో తీవ్ర ఆలస్యమైంది. హస్తం పార్టీ నిర్లక్ష్య చరిత్ర ఇప్పుడు రేవంత్‌రెడ్డి హయాంలోనూ మరోసారి పునరావృతమైంది. 2024 ఫిబ్రవరి ఒకటిన గ్రామ పంచాయతీల పాలకవర్గాలు ముగిసినా, నేటికీ ఎన్నికలు జరపకపోవడం, స్థానిక ఎన్నికలపై పార్టీ నిరాసక్తతను బయటపెడుతున్నది. దీంతో ప్రజాప్రతినిధులు లేని పంచాయతీలుగా మార్చారు. ఫలితంగా మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు మొట్టికాయలు వేసే పరిస్థితిని కాంగ్రెస్ పాలకులు తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1992 నుంచి 1994 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. 1992 సెప్టెంబర్ 20 నుంచి 1994 డిసెంబర్ 12 వరకు కాంగ్రెస్ నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అనంతరం 1994లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ఈ కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు దాదాపు నాలుగేండ్లపాటు ఆలస్యమయ్యాయి. 1992లో జరగాల్సిన ఎన్నికలు 1995-1996 వరకు వాయిదా పడ్డాయి. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత టీడీపీ స్థానిక ఎన్నికల నిర్వహణలో తాత్సారం చేశాయి.

## పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్ద చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన
- మధిర మండలంలో పర్యటించి మధిర
- ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం, పాల్గొన్న జిల్లా కలెక్టర్

మిగతా 2లో..

## కేరళ ఎయిర్‌పోర్టులో కదిలిన బ్రిటన్ యుద్ధ విమానం

సాంకేతిక కారణాలతో గత మూడు వారాలుగా కేరళ లోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టు లో నిలిచిపోయిన బ్రిటన్ రాయల్ నేవీ కి చెందిన యుద్ధ విమానం ఎఫ్-35బి ఎట్టకేలకు కదిలింది. ఆ విమానం మరమ్మతుల కోసం నిపుణులు దానిని హ్యాంగర్‌కు తగిలించి పార్క్ చేసిన ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించారు. ఆ ఫైటర్ జెట్‌కు మరమ్మతులు చేసేందుకు యూకే నుంచి 24 మంది ఏవియేషన్ ఇంజినీర్ల బృందం ప్రత్యేక పరికరాలతో రాయల్ ఎయిర్ ఫోర్స్ %ూ400వీ% విమానంలో ఆదివారం కేరళకు చేరుకుంది. ఆ విమానానికి మరమ్మతులు చేసేందుకు దానిని హ్యాంగర్‌కు తగిలించి తరలించారు. విమానం మరమ్మతు ఇక్కడ పూర్తవుతుందా లేదా అనే సంగతిని బ్రిటన్ నిపుణుల బృందం పరిశీలించనుంది. ఇక్కడే మరమ్మతు పూర్తయితే ఆ విమానం స్వయంగా బ్రిటన్‌కు వెళ్లనుంది. ఒకవేళ ఇక్కడ మరమ్మతు పూర్తయ్యే అవకాశం లేకపోతే దాన్ని సీ-17 గ్లోబ్‌మాస్టర్ అనే రవాణా విమానంలో బ్రిటన్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేరళ విమానాశ్రయంలో మూడు వారాలుగా ఉన్న ఫైటర్ జెట్ ఎఫ్-35బి విమానానికి భారీ భద్రత కల్పించామని, సాయుధ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది కాపలాగా ఉన్నారని భారత అధికారులు తెలిపారు. కాగా గత నెల ఇండో-యూకే నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్-35బి విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఆ విమానాన్ని జూన్ 14న అర్ధరాత్రి తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరత కారణంగా విమానాన్ని అత్యవసరంగా దించినట్లు వార్తలు.

## పోక్సో చట్టం ఓ గేమ్ చేంజర్

- తెలంగాణ 'భరోసా'అద్భుతం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ ప్రశంసలు
- ఉపాధ్యాయులు తల్లిదండ్రుల్లా వ్యవహరించాలి: హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ సూచన
- ముగిసిన 'వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్' సదస్సు



హైదరాబాద్, జూలై 6 : చిన్నారులపై జరిగే లైంగికదాడుపై నిజాయితీగా విచారణ జరిపి, సత్వరమే శిక్షలు అమలు చేస్తే పోక్సో చట్టం ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని, పిల్లలపై అత్యాచారానికి యత్నించాలంటేనే భయపడే రోజులు రావాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. లైంగిక దాడులకు గురైన చిన్నారులకు న్యాయం చేసేందుకు అన్ని విభాగాలు ఏకమవ్వాలని ఆయన ఉద్ఘాటించారు. పోక్సో చట్టంపై హైదరాబాద్‌లో జరిగిన 'వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాధితులకు న్యాయం చేయడాన్ని కేవలం చట్టపరమైన పరిష్కారాలతో ముగించకూడదని, వారికి పునరావాసం కల్పించడంతోపాటు గౌరవం, సమగ్ర చికిత్స వంటి అంశాలకూ విస్తరించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. బాధిత చిన్నారులకు న్యాయం చేసేందుకు తెలంగాణలో అమలవుతున్న 'భరోసా' మాడల్‌ను ఆయన ప్రశంసించారు. హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ మాట్లాడుతూ.. న్యాయ ప్రక్రియలలో ఆలస్యం వల్ల బాలల భవిష్యత్తుకు తీవ్ర విఘాతం ఏర్పడతుందని చెప్పారు.

# ఉద్యోగ అవకాశాలు లేవు, పదవి విరమణలే




ఖమ్మం, నేటి శుభోదయ : ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో రిటైర్మెంట్స్ తప్ప రిక్రూట్మెంట్స్ లేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేయడంతో కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర ఐదవ మహాసభ ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్లో జరిగింది. సభకు ముందు నగరంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యమైందని దేశ సంపదను ప్రైవేటుకు దారాదత్తం చేయడంలో మోడీ రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. అలీన విధానానికి కేంద్ర ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్నారని, యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్న ట్రంప్తో ప్రపంచానికి ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయన్నారు. అటువంటి ట్రంపు మోడీ ఏజెంట్గా మారాడని హేమంతరావు విమర్శించారు. మోడీ పాలనలో కార్పొరేట్లు తప్ప సామాన్యులెవరు సుఖంగా లేరని పదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు 114 శాతం పెరిగాయని తలసరి ఆదాయం తగ్గి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నిరో చక్రవర్తి పిడేల్ వాయించినట్లు దేశ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మోడీ విదేశీ పర్యటనలలో మునిగి తేలుతున్నాడని హేమంతరావు తెలిపారు. మతోన్మాద బిజెపితో దేశ భవిష్యత్తుకు ప్రమాదమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 18 మాసాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చులేదన్నారు. రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, హామీల అమలుకు వెంటనే పూనుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్కు సిపిఐ కట్టుబడి ఉందన్నారు. బిజెపి అధికారం కోసం కలలు కంటుందని. చైతన్యవంతమైన తెలంగాణలో బిజెపి కల నెరవేరదన్నారు. పట్టణీకరణ పెరుగుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు. కమ్యూనిస్టుల కారణంగానే ఖమ్మంకు ప్రశాంత నగరంగా పేరు వచ్చిందని హేమంతరావు తెలిపారు. పార్టీ విస్తరణే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.

**సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు : మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు**

సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు ఉన్నాయని ఈ స్థితిలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది అత్యంత ప్రమా దకరమన్నారు. మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పువ్వాడ మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలపడితే సమాజానికి శ్రేయస్కారమన్నారు. బలపడేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించుకోవాలని పువ్వాడ సూచించారు. యువతరానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఖమ్మం నగర కార్యదర్శి ఎస్కె జానిమియా ఆహుతులను వేదిక పైకి ఆహ్వా నించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మోహన్రావు, జాకీర్ తదితరులు పాల్గొనగా మహాసభకు వరదా నర్సింహారావు, కె. సతీష్రెడ్డి, నామ విజయ్కుమార్, ఆముదాల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.



## ఖమ్మం నగరంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

సిపిఐ నగర మహాసభలను పురస్కరించుకుని ఆదివారం అంబేద్కర్ సెంటర్ నుంచి ముస్తఫానగర్ సెంటర్, సెయింట్ మేరీస్ హైస్కూల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కోలాట, డప్పు దళాల ప్రదర్శన ముందు భాగంలో నడువగా వందలాది మంది. సిపిఐ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. సిపిఐ ప్రదర్శనతో బోనకల్ రోడ్డు అరుణ పతాక రెప రెపలతో కొత్త శోభను సంతరించుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు



**(మొదటి పేజీ తరువాయి)..**

ఎంపిక ప్రక్రియను చేయాలని అన్నారు. పనులు వేగవంతం చేస్తూ గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను ఆదేశించారు. పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గెదేలు కొనుగొలు కమిటీ పాదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలను ఆరా తీసారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యచరణ అమలు చేసుకోవాలని సూచించారు. పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్



న్యూఢిల్లీ,జూలై6 : ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

# ఎన్డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్

న్యూఢిల్లీ,జూలై : ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ర్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా- భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.



# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ (మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్): పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు రూ 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. హౌ ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. హౌగతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు. హౌ 93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రూ 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేలహౌరూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. హౌఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. హౌ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. హౌ పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం హయాంలో అమలు చేస్తున్నామని అన్నారు. హౌవిద్యార్థుల కోసం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.



**మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన**

అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు భరోసా ఎక్కడ

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందన కరువు
- మూడు నెలలు గడిచినా పరిష్కారం నిల్
- కలెక్టర్ సాబ్ దృష్టి సారించాలి



**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెల్లపోసుకుంటే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోటి ఆశలతో ప్రజావాణి కి వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆయా విభాగాల అధికా రులు అంతగా చొరవ చూపడం లేదు. ఫలితంగా బాధితుల బాధలు తీర్చే నాధుడే కరువయ్యాడు.

### మూడు నెలలు గడిచిన స్పందన లేదు..

ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన పడిశాల మధుసూదన్ రావు 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశాడు. నేటి వరకు దానికి సంబంధించిన బిల్లు విడుదల కాలేదు. ఇదేమిటని ఆరా తీసేందుకు పలుమార్లు సంబంధిత కార్యాలయానికి మధుసూదన్ రావు వెళ్లగా అధికారుల నుండి సరైన సమాధానం రాలేదు. దీంతో విసిగి వేసారిన బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని అడిగాడు. అయినప్పటికీ అధికారులు సరియైన సమాచారం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. దీనిపై మరింత సమగ్రంగా లోతుగా వివరాలు సేకరించగా అసలు ఆ వర్కు ఇంకా స్టార్ట్ చేయని జాబితాలో అధికారులు చేర్చారు. ఇది పంచాయతీరాజ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. పని పూర్తి చేసి మూడేళ్లు గడిచినప్పటికీ అసలు పని స్టార్ట్ కాలేదు అని చూపించడం, ఇదేమని ప్రశ్నించిన బాధి తుడిని పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని బాధితులు పేర్కొన్నాడు. దీంతో మరింత మనోవేదనకు గురైన మధుసూదన్ రావు 2025 మార్చి నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ మధుసూదన్ రావుకు న్యాయం జరగలేదు. స్వయంగా జిల్లా ప్రజావాణిలోనే ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి బాధితుడు చేరుకున్నాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిగతులు తెలుసుకొని మధుసూదన్ రావు లాంటి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని పూర్తయినప్పటికీ అసలు పనే ప్రారంభించలేదని జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# పీర్లను దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



మాధగోని జంగయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం జులై 6 (నేటి శుభోదయ)** మంచాల. మండలం. ఆరుట్ల. గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా శనివారం రాత్రి ముస్లిం సోదరులు. ప్రతిష్ఠించిన పీర్లను దర్శించుకొని పీర్లపై దాట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ పార్టీ. సీనియర్. నాయకుడుమాధగోనిజంగయ్యగౌడ్. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జెఎసి ఛైర్మెన్ కంబాల పల్లి భాస్కర్ గ్రామ పెద్దలు మాడుగుల కృష్ణ గౌడ్ ముస్లిం సోదరులు పెద్దలనుశాలువాతోఘనంగాసన్మానించారుఅనంతరం ముస్లిం సోదరులతో కలిసి పిర్లముందు మంట చుట్టు తిరుగుతూదులఆటలో చిందులు వేసిన పెద్దలుఈసందర్భగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగో ని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులుపీర్లనుప్రతిష్ఠించిన రోజు నుండి. పదిరోజులు పీర్లనుఎత్తి ఊరేగింపు చేసే రోజు వరకు ఆనాటి నుండి నేటి వరకు. గ్రామాల్లో హిందూ ముస్లింబాయిబాయి అంటూ సోదర భావంతో పీర్ల ముందు మంట వేసి హస్సేదుల అంటూ హిందూ ముస్లిం సోదరులు కలిసి ఒకరినొకరు చేతులుపట్టుకొని ఆటలుఆడుతూ చిందులు వేయటం చాలాసంతోషకరం అన్నారు. ఎప్పట్టికి హిందూముస్లిం. బాయిబాయి అంటూ కలిసిమెలిసిసుఖసంతోషాలతో జీవించాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లింసోదరులు. యండి. జిలనియండి. గాలబ్. యండి. సలాం. యండి. రపిక్. యండి. సద్దాం. యండి. సజీన్. యండి. హజిమ్. యండి. గాపర్. ఆశ్రాఫ్. యండిషకేర్. తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి





- **బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ఉపాధ్యక్షులు లపంగి రాజు**

**ఇబ్రహీంపట్నం జులై 6 (నేటి శుభోదయ):** బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ కోశాధికారి చెక్క రంజిత్ కుమార్ అధ్యక్షతన తుర్కయాంజాల్ చౌరస్తా లో బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ మరియ ఉపాధ్యక్షులు లపంగి రాజులు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూ మరొక వైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ , సామాజిక విప్లవ యోధుడు, సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా యడవల్లి శ్యామ్, మాజీ కార్యదర్శి జంతుక సైదులు, సుధాకర్, తదితరులు

# కనకదుర్గమ్మ,వాసవి మాతలకు ఆషాడ సారె





**దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ**–స్థానిక మండల కేంద్రంలో గల శ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆషాడ మాసం సందర్భంగా ఆలయంలో వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారు వాసవి మాతకు ఆషాడ మాస సారే ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు ఈ నేపథ్యంలో ఆల యాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు అమ్మవార్లు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు భక్తులు శ్రీ విజయ మహాగణపతి మరియు శ్రీమట్టి భక్తాంజనేయ స్వామి వారి ఆలయం ఆలయం నుండి కావిడితో మేళతా ళాలతో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్దకు విచ్చేశారు అనంతరం ప్రత్యేక పూజలు అనం తరం మహిళలు అమ్మవార్లకు చీర సారె సమర్పిం చరు అనంతరం విచ్చేసిన భక్తులకు ఆల యం వద్ద నారాయణ సేవ(అన్న దానం) నిర్వహించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబద్రం, దారా ప్రసాద్ వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్ వినోద్ సాయిరాం, వెంకటే శ్వరరావు, Lic మాడా లక్ష్మీనారా యణ, గంగిశెట్టి వెంకన్న, అఖిల్, పోసి, దారా తాతరావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్



పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, నేటి శుభోదయ :** సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డం గుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వాలో జ న్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యా యం, సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయ కుడు కాదు – ఆయన అణగారిన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యులు , భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొట్టేముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐయన్‌టియుసి అద్యక్షులు నరాల నరేష్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ,భూక్యా సురేష్ నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ, శ్రీనివాస్, రమణ, ఫరీద్ ఖాద్రి, యూ సఫ్,బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి, గుంటి భవా ని, రమాదేవి, నీలవేణి, నాయకులు పాల్గొన్నారు.

# కెకె రాజాను ఘనంగా సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు



**చేవేళ్ల నియోజకవర్గం నేటిశుభోదయ ప్రతినిధి జులై 06** బుద్ధుడితో నా ప్రయాణం బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ మహత్తరమైన తెలుగు నాటకంను రెండు తెలుగు రాష్ట్రాల్లో కె. కె. రాజా ఆధ్వర్యంలో దిగ్విజయంగా ప్రదర్శనలను జరిపపిస్తున్న నందువలన ఆదివారం నాడు హైదరాబాద్ నగరం లో కేకే రాజా ఆఫీసులో రిపబ్లిక్ కన్ పార్టీ ఆఫ్ ఇండియా (టి.జి ఏ.పి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘము రెండు రాష్ట్రాలలోని ప్రజలు యువకులు, విద్యార్థులు, మహిళలు దళిత సహెూదరులు ఎంతో స్ఫూర్తి పొందుతున్నాన్నారు మహత్తరమైన ప్రదర్శనను ప్రజల ముందుకు తీసుకొచ్చి కేకే రాజాకు ప్రత్యేక ధన్యవాదములు జై బీములు తెలుపుతూ వారిని సత్కరించడం జరిగింది. కేకే రాజా వారి ఆఫీసులో రిపబ్లిక్ కన్ పార్టీ ఆఫ్ ఇండియా (టి.జి ఏ.పి ఆలిండియా అంబేద్కర్ సంఘం వారి ఆధ్వర్యంలో రాజా గారికి చిరు సన్మానం చేయడం జరిగింది. వారిని కలిసి సత్కరించిన వారిలో టి. పద్మారావు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా, చీఫ్ కోఆర్డినేటర్,(టిఎస్అండ్ఏపీ),ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు, రాష్ట్ర కార్యదర్శి దుప్పాడ అప్పలరాజు, కృష్ణ మోహన్,పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 8 మంది ఫేక్ డాక్టర్లు

### తనిఖీల్లో గుర్తించిన టీజీఎంసీ





**హైదరాబాద్, నేటి శుభోదయ :** అర్హత లేకుండానే వైద్యం చేస్తున్న 8 మంది ఫేక్ డాక్టర్లను గుర్తించామని, వారిపై ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ సిటీలోని బౌరంపేట్, దుండిగల్, సూరారం ప్రాంతాల్లో నకిలీ డాక్టర్లు యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, ఐవీ ఫ్లూయిడ్స్ వంటి అధిక స్థాయి మందులను రోగులకిచ్చి హాని కలిగిస్తున్నారు. సమాచారం అందుకున్న టీజీఎంసీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆరెంజ్ క్లినిక్ (ఎస్ కే. నగులమీరా), బీఎల్ఆర్ క్లినిక్ (డా. పి. సూర్యలత), నాని మినీ హాస్పిటల్ (కె. వెంకటేశ్), శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (వై. సూర్యనారాయణ), శ్రీ శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (శివ శంకర్), బాలాజీ క్లినిక్ (వి. విట్టల్), నందుశ్వర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (శంకర్ గౌడ్), మస్తాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (ఎస్ కే మస్తాన్) సెంటర్లపై టీజీఎంసీ వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, సభ్యుడు డా. విష్ణు బృందాలు దాడులు నిర్వహించాయి. అనంతరం నిందితులపై ఎన్ఎంసీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వాట్సప్ నంబర్ 91543 82727 ద్వారా తెలియచేయాలని ప్రజలను కోరారు.

# డాక్టర్ రుద్ర గౌతమ నరేష్ కు మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాకు చెందిన సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రుద్ర గౌతమ నరేష్ కు శనివారం రాత్రి హైదరాబాదులో గవర్నర్ శ్రీ విష్ణు దేవ వర్మ కలెక్టర్ హరిచంద్ర న ల చేతుల మీద మెడికల్ ఎక్సలెన్స్2025 అవార్డును పొందారు. పేద ప్రజల ఆరోగ్యాల లక్ష్యంగా ఖమ్మం సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు వెళ్లి నిరుపేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి నిరుపేదలైన అనారోగ్యాలకు మందులు ఉచితంగా అందజేస్తున్నారు. సోమవారం నాటికి 30, 000 వేల మంది కి వివిధ రకాల వైద్య సేవలను సురక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాన్ని అందించారు. మెడికల్ ఎక్సలెన్స్ అవార్డును పొందిన డాక్టర్ గౌతమ్ నరేష్‌ను హాస్పిటల్ సహచర వైద్యులు, సిబ్బంది, ప్రముఖులు అభినందించారు.

# గంగోత్రి వరకు ద్విచక్రయాత్ర



### నందిపేట్ యువకుల తీర్థయాత్ర



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:జులై 6(నేటిశుభోదయ) (నందిపేట్)** నందిపేట్ గ్రామానికి చెందిన యువకులు ఎ.దేవీదాస్,చింత నవనీత్‌లు ద్విచక్రవాహనంపై విస్తృత తీర్థయాత్రకు పయనమయ్యారు. గత సోమవారం నందిపేట్ నుంచి బస్కోడా వరకు 630 కిలోమీటర్లు,రెండో రోజు బృందావన్ వరకు 625 కిలోమీటర్లు దూరం ప్రయాణించారు. మూడో రోజు బృందావన్‌లో శ్రీకృష్ణకు సంబంధించిన 6 ప్రధాన ఆలయాలు,4 ధామ్‌లను దర్శించి, సాయంత్రం మోరాదాబాద్ చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. నాల్గో రోజు హరిద్వార్‌లో గంగా హారతి, రిషికేశ్‌లో త్రివేణీ సంగమాన్ని దర్శించి రాత్రికి నౌగాన్ చేరారు. ఐదవ రోజు వరకు 340 కిలోమీటర్లు ప్రయాణించి గంగోత్రి చేరుకుని గది ఏర్పాటు చేసుకున్నారు. ఈ పుణ్యయాత్రలో ప్రతి రోజు ఒక్కసారి భోజనం,ఒక్కసారే టీఫిన్ తో సరిపెట్టుకుంటూ, ప్రతి రోజు కొత్త అనుభూతులను ఆస్వాదిస్తూ ఆత్మానందంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు 2165 కిలోమీటర్లు ప్రయాణం సాగించడం జరిగింది అన్నారు. వీరిని నిజామాబాద్ జిల్లా స్టాపర్ చిలుక విజయకుమార్ ఫోన్ లో సంప్రదించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రస్థాయి పుట్ బాల్ కు యడవల్లి విద్యార్థుల ఎంపిక





### క్రీడల్లో ప్రోత్సాహం ఉంటుందని మాట ఇచ్చిన పాఠశాల యాజమాన్యం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఆనతి కాలంలోనే రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థుల ఎంపిక చేశారు. కోచ్ పిడీలు కె ఆదర్శ బి కృష్ణయ్యలచే ప్రత్యేక శిక్షణ పొందారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా పెరిగిన అడ్మిషన్లు నేపథ్యంలో శుక్రవారం వివి పాలెం క్యాడర్ వ్యాలి స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ ఫుట్బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యడవల్లికి చెందిన పదవ తరగతి విద్యార్థులు దుశర్ల యశ్వంతి, దొంతగాని పావని ఎంపికైనారు. వీరు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపురంలో జులై 9 నుండి 12 వరకు జరుగు రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగలక్ష్మి, క్రీడల ఇంచార్జ్ బి.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. పావని ఉమ్మడి ఖమ్మం జిల్లా టీంకు గోల్ కీపర్ గా ఎంపికైందని గత మూడు సంవత్సరాలుగా సబ్ జూనియర్ మరియు జూనియర్ టీమ్లకు మూడుసార్లు గోల్ కీపర్ గా ప్రతిభ చాటిందని అలాగే యశ్వంతి గత సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైందని, 2023లో జరిగిన ఎన్ ఎం ఎం ఎస్ లో యశ్వంతి జిల్లా టాపర్గా నిలిచిందని ,ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో జిల్లా టాపర్గా ఉండబోతుందని వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి రమణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం నాగలక్ష్మి ,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు





**రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ):** బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కుమారి అద్దేశి సదాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అరాంఘర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మహిళలతో కలిసి సదాలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశ మొదటి ఉప ప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఈ సందర్భంగా సదాలక్ష్మి ప్రత్యేకంగా కొనియాడారు. దళిత జాతి ముద్దుబిడ్డగా దేశానికి బాబు జగ్జీవన్ రామ్ వినలేని సేవలందించారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి మహనీయుని ఈ దేశం కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయమని ఆమె అన్నారు. ఆయన చూపిన అడుగు బాటల్లో మనందరం నడవాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి భారతీయుడు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి


- సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 06, (నేటి శుభోదయ), కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైవి రామారావు అధ్యక్షత వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని జులై 9 వ తారీకు జరిగే ర్యాలీని ఉద్యోగులు కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరి కంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, పాల్గొన్నారు.

# ఏడుకొండలు దిగివచ్చిన శ్రీనివాసుడు







- ఇలలోకి దిగివచ్చి భక్తులను ఆశీర్వదిస్తున్న కలియుగ వైకుంఠ వాసుడు శ్రీనివాసుడు
- గోవిందా గోవిందా అంటూ హరినామ స్మరణతో మారుమోగుతున్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం
- భారీగా తరలివస్తున్న భక్తులు
- శనివారం మధ్యాహ్నం వేలాదిమందికి అన్న ప్రసాద సౌకర్యం కల్పిస్తున్న ఆలయ కమిటీ
- కోలాటం పండరి భజన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన భక్తులు

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి)
పామూరు వరికుంటపాడు మండలాల్లో ఎక్కడా లేని విధంగా సువిశాలమైన ప్రాంగణంలో జాతీయ రహదారికి ఆనుకొని వరికుంటపాడు వద్ద (వైకుంటపురం) పెండ్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా, ఆపదల నుంచి కాపాడే ఆపద మొక్కులవాడిగా నిత్య దూప దీప నైవేద్యాలతో దేదీప్యమానంగా శ్రీనివాసుడు పూజలు అందుకుంటున్నాడు. ఏడుకొండల వాడిని భక్తుల దరి చేర్చిన పెండ్యాలవారు కలియుగ వైకుంఠం తిరుమల ఏడుకొండల స్వామిని భక్తుల చెంతకు చేర్చిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు. పామూరు లాంటి పెద్ద పట్టణంలో కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లేని లోటు భక్తులకు తీర్చిన పెండ్యాల సూర్యనారాయణ దంపతులు.

**జాతీయ రహదారికి ఆనుకొని ఉండటంతో మెరుగైన రవాణా సౌకర్యం**

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం జాతీయ రహదారికి అనుకొని ఉండడంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. అందువలన భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కూడా ఉండడంతో భక్తులు విరివిగా ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

**వేల మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు ఆలయ కమిటీ సభ్యులు**

ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారిని దర్శించుకునే ప్రతి భక్తుడికి అన్న ప్రసాదం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది. ఎంతోమంది భక్తులు అన్న ప్రసాదానికి భారీగా విరాళాలు అందిస్తూ ఉంటారు. భక్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తూ మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా ఒక దాత ఏర్పాటు చేసి ఉన్నాడు. దాతలు సహకరిస్తే గోశాల, వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తాం. పెండ్యాల సూర్యనారాయణ దాతలు సహకరిస్తే గోశాలను ఏర్పాటు చేయడం, వృద్ధాశ్రమం ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లు ఆయన అన్నారు. భవిష్యత్తులో భక్తులకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు, భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

# ఆ ధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



- 1998-99 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు
- 1 లక్ష రూ. 50 కిలోల బియ్యం అందజేత

ఇబ్రహీంపట్నం జులై 6 ( నేటి శుభోదయ)
ఆచారి మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 1998-99 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు దొడ్డి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే, ఆదివారం అనంతరం.. తన స్నేహితుడు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి 1 లక్ష రూపాయలు, 50 కిలోల బియ్యం , ఆర్థిక సాయం అందించారు. వారి పిల్లలు చదువుకోవడం కోసం భవిష్యత్తులో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధపడొద్దు, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సరిత రంగారెడ్డి, లిక్కి నర్సింహారెడ్డి, సింగారం వెంకటయ్య, ఇబ్రహీం, స్నేహితులు శ్రీనివాస్ చారి, కొండ్రు శివ, ఎన్ నరేష్, పి శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, యాదగిరి, పి రమేష్, సుధాకర్, అలివేలు, సరిత తదితరులు పాల్గొన్నారు.

# డొంకేశ్వర్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు 27 మందికి బాసర ఐఐటిలో సీట్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ): డొంకేశ్వర్ మండల కేంద్రంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు బాసరలో గల ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు. శుక్రవారం విడుదలైనటువంటి ఆర్ జి యు కె టి బాసర ఫలితాలలో 19 మంది అమ్మాయిలు,8 గురు అబ్బాయిలకు సీట్లు వచ్చాయి. ముని పెన్నడూ లేని విధంగా డొంకేశ్వర్ చరిత్రలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు రావడం ఇదే ప్రథమం కావడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల ప్రజలను ఉద్దేశించి అత్యున్నత ప్రమాణాలతో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నది అని అన్నారు. కావున అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చూడాలని నేడు ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటుగా బీటెక్లో ఉచిత విద్య అందుతుందని అంతేకాకుండా ట్రిబుల్ ఐటీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి కేటగిరీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఇప్పటికైనా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను కాకుండా గవర్నమెంట్ స్కూళ్లలో మంచి విద్యాబోధన అందుతుందని గుర్తించాలని అన్నారు. ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని ఇంకో అడుగు ముందుకు వేసి నేటి పోటీ ప్రపంచానికి తగినట్లుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించి విద్యార్థులకు ఇంకా ఎన్నో విజయాల సాధనలో విద్యార్థులకు తోడుగా ఉండి వారి తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చడంలో భాగస్వామ్యం అవుతామని "ప్రైవేట్ పాఠశాలలు వద్దు – ప్రభుత్వ పాఠశాలలు ముద్దు" అని ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ అన్నారు. పిల్లలు ఇంతటి నైపుణ్యాన్ని కనబరచడానికి తోడ్పడినటువంటి మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను,ఉపాధ్యాయులను గ్రామ అభివృద్ధి కమిటీ, ప్రజలు,తల్లిదండ్రులు అభినందించారు.

## నూతన జెన్కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ ని కలిసిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము నాయకులు



చేవేళ్ల నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతి నిధి జులై 06
ఇటీవల తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ని హైదరాబాద్ నగరంలో ఆదివారం నాడు జెన్కో కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల భోకే తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణా,జోసెఫ్ కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ ఘన నివాళి



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ): మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో బి.జె.ఆర్(ఆరంఘర్) ఎక్స్రోడ్లో బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరిం చుకుని,బీఆర్ఎస్ పార్టీ మైలార్దేవ్పల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వేంకటేష్ కురుమ మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ...సమానత్వం కోసం పోరాడిన మహానేతకు అందరు హృదయపూర్వకంగా ఘన నివాళ్ళు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ గారు భారత రాజకీయాల్లో చిన్న వయసు లోనే అపూర్వమైన స్థానం దక్కించుకున్న నాయకుడు అన్నారు. విద్య,ఉద్యోగాల్లో దళితులకు హక్కులు కల్పించేందుకు సమరశీలుడిగా నిలిచారని గుర్తు చేసారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలకపాత్ర పోషించారని అన్నారు. అఖిల భారత వెనుకబడిన తరగతుల సంఘ స్థాపకుడిగా, వ్యవసాయ మంత్రి,ఉప ప్రధాని హెూదాలో దేశానికి అమూల్యమైన సేవలందించారు, బి.ఆర్.ఎస్ పార్టీ తరపున నివాళ్ళు అర్పించడం జరిగింది భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ ,సోమ శ్రీనివాస్ గుప్త,గుమ్మడి కుమార్, మంచర్ల చిరంజీవి, ఈర్ల ప్రవీణ్ , దుర్గేష్ జగదీష్, సునీల్, వెంకటరమణ, భాస్కర్, మహిళా నాయకురాలు,సరిత, భూదేవి ,అరుణ రెడ్డి,,ఈశ్వర్ నేత, యేశాల వెంకటేష్, మహేష్ ,శకర్,జగన్ ,యాదగిరి ,అశోక్,, పోతారాజ్ రమేష్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన అన్ని విభాగా ల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యూచర్ కిడ్స్ స్కూలు ఆద్వర్యంలో ఆంధ్ర తెలంగాణ జోన్-ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు





మణికొండ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ):
మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు ఆద్వర్యంలో ఆంధ్ర తెలంగాణ జోన్-ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు అల్కాపూర్ లో గల జయశంకర్ పార్కులో మొత్తంగా 14 బాలికల జట్టులు పోటీలలో పాల్గొన్నారు. అండర్ 14,16 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ, రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించగా మూడవ స్థానం సుజాత గర్ల్స్ స్కూల్ సాధించారని తదనంతరం అండర్ 17 లో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ నిర్వాహకులు తెలిపారు. రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించారని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు డైరెక్టర్ శైలజా రావు, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, కోశాధికారి హరనాథ్ రెడ్డి ఆటల పోటీలకు సంబంధించి ఇంటర్ నేషనల్ కోచ్ అరబిందో, రిఫరీ వినోద్ కుమార్, రాజి రెడ్డి, నార్మన్ లు తెలియచేశారు. ఆదివారం రోజున బాలుల బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో మొత్తంగా 15 జట్టులు పాల్గొనగా అందుకు గాను ముఖ్య అతిథిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహా దారుడు అందె లక్ష్మణ్ రావు, చీఫ్ పాట్రన్, స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో ఫ్యూచర్ కిడ్స్ స్కూలు క్రీడాకారు లతో పాటు సుజాత, నాసిర్, గీతాంజలి వేదిక, ఇంటర్ నేషనల్, కల్పా స్కూలు వారు పాల్గొన్నారు. ఆదివారం రోజున అంతిమ ఫలితాలలో అండర్ 14, 17 మరియు 19 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ, రెండవ స్థానం నాసర్ పాఠశాల వారు సాదించినారని, ఈ పోటీలలో ఉత్తమముగా ఆట ఆడిన వారిని నేషనల్ లెవెల్ పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలియ జేసినారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

## ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ):
రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయం లో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశ జాతీయ ఐక్యత దేశ ఉజ్వల భవిష్యత్తు కు పాటుపడిన మహా నేత, విద్య వేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ బిజెపి ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యునతి కోసం పాటు పడిన సామాజిక న్యాయ సాధకుడు "భారత ఉప ప్రధాని డాక్టర్. బాబు జీవన్రామ్ గారి వర్ధంతి" సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహానుభావుడు బాబు జగ్జీ వన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ మహాను భావుల వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకులు జోగి రవి, డివి జన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, బుచ్చి రెడ్డి, బి. నరసింహ, ఎన్.జగన్, వెంకట్ రమణ గుప్తా, బబ్లూ,ఎల్ వి రెడ్డి, గోపాల్ నాయక్, ఈ రవి, జీ. మోహన్, రమేశ్ రెడ్డి, కుర్మయ్య, రామ రావు, ఏ. శేఖర్, రాజు స్వామి, బాబు రావు, శంకర్,కిరణ్,ఉత్తమ్, పాల్గొనడం జరిగింది.

# రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి





రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ):
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ మైలార్దేవ్పల్లి మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి తో పాటు అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీ శంకర్, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, బి ఆర్ ఎస్ పార్టీ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కురుమ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి ధనుంజయ్, దళిత సంఘాల నేతలు ఉద్యోగులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఇతర నేతలు నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రామ్ గారు ఏప్రిల్ 5,1908 న జన్మించారని, జూలై 6,1986 న మరణించారని. ఆయనను బాబూజీ అని కూడా పిలుస్తారని అన్నారు. అతను భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తి,అలాగే రాజకీయ నాయకుడు కూడా. అతను 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడని భారత ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని కొనియాడారు. అట్టడుగు పేదలకోసం పార్లమెంట్ లో చట్టాలను అమలుచేసి వాటి ఫలాలు అందరికి అందే విందంగా ఆయన కృషి చేసారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రశయూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్ ,కోరని దయానంద్, పలుగుచెరువు మహేష్,పోనమోని మల్లేష్ యాదవ్,కోలన్ సుభాష్ రెడ్డి,జాలిగం చిత్తారి,నోముల రాము యాదవ్,డా.శ్రీరాములు,పోయిల మోహన్ రావు,పోతురాజు, యాదయ్య మాదిగ,నాన్నగారి రాంచందర్ మాదిగ,బూదేవి,అరుణ రెడ్డి, సరితా మహేష్,గోల్కొండ రాజు కుమార్,యాదయ్య, బాబురావు, ఎడ్లకాడి చంద్రశేకర్, గౌతమ్,జనార్ధన్, సుమన్, మంచర్ల చిరంజీవి,మహేష్,ఆదిరాల శ్రీనివాస్, రవి కుమార్,మంత్రి చంద్రశేఖర్,పచ్చ శ్రీనివాస్, నర్సింగ్ రావు,దాసరి రమేష్,గడ్డం సామెల్, వీర్లపల్లి నవీన్,సికెందర్,వివిధ సంఘాల, వివిధ పార్టీ ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేబి దొడ్డి గ్రామంలో ఇందిరమ్మా ఇంటి నిర్మాణానికి ప్రారంభించిన దండు ఇస్తారి



శంషాబాద్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) :శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కె.బి దొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి ప్రారంభించారు. కెబి దొడ్డి గ్రామంలో బైండ్ల లక్ష్మి అశోక్ లు నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మా ణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం మంజూరు కావడంతో పనులను దండు ఇస్తారి ప్రారంభించారు. ఈ సందర్భంగా దండు ఇస్తారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని తూచా తప్పకుండా నెరవేరుస్తుందని ఆయన అన్నారు. కూడులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటుందని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీని నెరవేర్చి ప్రజల కలలను సహకారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజ ల పార్టీ అని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామా నాయ కులూ శ్రీనివాస్ రెడ్డి , ప్రభాకర్ గౌడ్, మల్లికా ర్జున్, రాజు గౌడ్, చందు, అర్చిత్, నవీన్, కుమార్, సురేష్, యాదయ్య, జైపాల్, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం శ్రమించిన మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 06, (నేటి శుభోదయ): పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కొత్వాల పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వాడలలో సమ్మె ప్రచారాన్ని నిర్వహించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 06, (నేటి శుభోదయ): కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె యొక్క ప్రచారాన్ని ప్రతి కార్మిక వాడలో విస్తృతంగా నిర్వహించాలని ప్రతి కార్మిక కుటుంబం సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు అయ్యేలా ఆయా సంఘాల నాయకులు కృషి చేయాలని శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అనుకోజు మధుసూదనాచారి అప్పారి రాములు కోరారు. ఆదివారం పట్టణంలోని కార్పెంటర్స్ నివాస ప్రాంతాలకు యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెళ్లి కార్పెంటర్స్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సమ్మె యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా అప్పారి రాము మధుసూదనాచారి లు మాట్లాడుతూ ఈ సమ్మె జీతాల కోసమో బత్యాల కోసమో కాదని కార్మికుల జీవితాలు నిలబెట్టుకో ఉండేందుకు హక్కులను కాపాడుకునేందుకు నిర్వహిస్తున్న సమ్మె అని అన్నారు. కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కూడా పాటిస్తుందని ఆరోపించారు. పక్క రాష్ట్రం పనిగట్టల సవరణ చట్టాన్ని అమలుపరుస్తూ 12 గంటల పని విధానాన్ని కొనసాగిస్తుందని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇకపై పది గంటల పని విధానాన్ని కొనసాగిస్తామని స్వయాన ముఖ్యమంత్రి తెలపటం కార్మికుల హక్కులను కాలరాయటమేనని అన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కుటుంబాలను వెల్లదీస్తున్న కార్మికులు పనిగంటలను పెంచితే వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల కాలరాసేందుకే చట్టాల స్థానంలో కోడ్లను తీసుకొస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె అత్యంత ప్రాధాన్యతతో కూడుకుందని ప్రతి కార్పెంటర్ తన కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొనటమే కాకుండా పట్టణంలో జరిగే మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు బుద్ధోజు శ్రీను గౌరవ అధ్యక్షులు నరసింహ చారి ఇలా సత్య నారాయణ అనుకోజు శివ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ముచ్చింతలలో బాబూ జగ్జీవన్‌రామ్‌కి నివాళులు





## అంబేద్కర్ సేవ సమితి సంఘం

శంషాబాద్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ): అంటరానితనంపై పోరాడి, దేశానికి దశాబ్దాలపాటు సేవలు అందించి, సమాజంలో సమానత్వం కోసం పాటుపడిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్ అనిఅంటు ఆయన జీవితం గురించి అంబేద్కర్ సేవ సమితి అధ్యక్షుడు జొన్నాడ యాదగిరి తెలిపారు.అయిన సమానత్వం కోసం పోరాడిన మహనీ యుడు ఆయన అంటరానివారి కోసం సమానత్వం సాధించడానికి అంకితమైన "అఖిల భారత అణగారిన వర్గాల కూటమి" (ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్) స్థాపనకు సహకరించారు అని వైస్ ప్రెసిడెంట్ కత్తుల విశాల్ తెలిపారు. భారతదేశ తొలి ఉప ప్రధానిగా అలాగే ఎన్నో మంత్రిత్వ శాఖలో కేంద్ర మంత్రిగా పనిచేసే బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ దళిత దళిత జాతికి స్ఫూర్తిదాయకుడని కొనియాడారు. ఈ సందర్భం గా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ జొన్నాడ యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ కత్తుల.విశాల్,జే.రాఘవేందర్(సొసైటీ బ్యాంకు డైరెక్టర్ మరియు మాజీ ఉప సర్పంచ్), బి.పెంటయ్య(మాజీ సర్పంచ్ మాజీ బ్యాంకు డైరెక్టర్ ),వి,చంద్రయ్య (మాజీ ఎంపీటీసీ), వి,రాజు చారి(మాజీ వార్డ్ మెంబర్), కె.ప్రశాంత్(మాజీ వార్డ్ మెంబర్),కె,సుభాష్(మాజీ వార్డ్ మెంబెర్), కె,తిరుపతి(గ్రామ ఆలయ కమిటీ మాజీ చైర్మన్), కె,లక్ష్మయ్య,సి,వెంకటేష్, కె.యాదయ్య, జే,శ్రీకాంత్,కె,రూపసాగర్,కె.పృథ్వీ రాజ్,జే,సుందర్ రాజ్,కె,రాఘు, రాకేష్, కె,ప్రదీప్,జే.మహేశ్, జే,అఖిల్, గ్రామ మాజీ సర్పంచులు,బ్యాంకు డైరెక్టర్లు,ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,కమిటీ సభ్యులు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీతు రెసిడెన్సీలో మెహేంది



మణికొండ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) :మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెహేంది కార్యక్రమాన్ని నిర్వహించారు.గీతు రెసిడెన్సీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా మెహిందీ అనేది భారత దేవికి ఎంతో ప్రీతికరమైందని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహిళల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రూపా రెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు మెహేందిని వేసుకుని సంబురంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా మెహేంది కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం మహిళల్లో నూతన ఉత్తేజాన్ని పెంపొందించిందని ఆమె అభివర్ణించారు. ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులు ఈ సంస్కృతిని ఎంతగానో ఆసక్తితో నిర్వహిస్తారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీకి చెందిన పార్టీ మహిళలు, ఫిదా సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు శూన్యం

- ఏజెన్సీ భద్రాచలంలో ప్రవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా స్కూల్ యూనిఫాం,టై ,బెల్టు అమ్మకాలు.
- విద్యా సంవత్సరం మొదలైన రోజు నుండి చివరి వరకు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి పిండి పీడించి ఫీజుల వసూళ్లు.
- విద్యాహక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి.
- ఫీజులు నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న శ్రీ చైతన్య, త్రివేణి, శ్రీవిద్య స్కూల్ పర్మిషన్లను రద్దు చేయాలి
- పిడిఎస్‌యు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూలై 06, (నేటి శుభోదయ): భద్రాచలం పట్టణంలో డివికె భవనం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండగుల రామ్ చరణ్ పాల్గొని మాట్లాడుతూ కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థ పై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతుల ను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయుల ను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుద్ది లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ- అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ము తూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించు కోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# వృద్ధులకు చేయూత







వైరా, నేటి శుభోదయ : ఎటువంటి ఆర్థిక స్తోమత లేక వృద్ధాశ్రమల్లో జీవిస్తున్న వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని ఉద్దేశంతో వృద్ధాశ్ర మానికి పలు విధాలుగా తోడ్పాటున అందిస్తు న్నామని వాసవి క్లబ్ జిల్లా అధికారి శ్రీ పెను గొండ ఉపేంద్ర రావు అన్నారు గొల్లపూడి వృద్ధా శ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వర రావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట బడి పాఠశాల యందు ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రిగారైన కీర్తిశేషులు లక్ష్మీ నరసయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినంద నీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి గుండెల శరణ్, తాడికొండ రాము, యాస కృష్ణకుమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరిశెట్టి జనార్దన్, శ్రీను ,నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# అంతోటి రాములమ్మకు నివాళులు

**మాజీ జడ్పిటిసి బానోతు కొండ**





రాథోడ్, బోనకల్, నేటి శుభోదయ జులై 06: బోనకల్ మండల కేంద్రంలో గల హరిజన కాలనీలో అనారోగ్య కారణంగా తోటి రాములు మృతి చెందడంతో మృతదేహానికి బోనకల్లు మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఈ కార్య క్రమంలో...మృతురాలు:-అంతోటి రాములమ్మ అంతోటి ఆది, తెల్లూరి రమేష్, అంతోటి వెంకయ్య, యేటూరీ రాధాకృష్ణ ,మందా నాగరాజు, బోడా కృష్ణ, నారపోగు విజయ్,యేటూరి పవన్,తిరుమలరావు, అంతోటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ
- వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ

వైరా, జులై 6 నేటి శుభోదయ : దేశవ్యాప్తంగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెకు దేశంలో గల అన్ని ట్రేడ్ యూనియన్లు మరియు రైతు సంగం వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలతో పాటు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )కూడా మద్దతు తెలుపుతూ ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా మండల అధ్యక్షురాలుబాణాలవెంకట్రావమ్మ కోరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఐద్వా నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా గ్రామ అధ్యక్షురాలుగా మాగంటి సుందరమ్మ , కార్యదర్శిగా మాగంటి నాగమణి, ఉపాధ్యక్షురాలుగా మాగంటి పుల్లమ్మ, సహాయ కార్యదర్శిగా పుల్లమ్మ,మాగంటి భాగ్యమ్మ మరో 15 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ దేశంలో ప్రతి రోజు ఎక్కడో చోట స్త్రీలపైఅత్యాచారాలు, లైంగిక వేధింపులు హత్యలు జరుగుతున్నాయని గత పది సంవత్సరాల మోడీ పాలలో అవి మరింత ఎక్కువ అయ్యాయని ఆమె విచారం ఎలా బుచ్చారు. కేంద్ర బిజెపి పాలనలో మైనార్టీలపై, క్రిస్టియన్ ల పై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ఉద్యమాలలోకి వచ్చి ప్రతి ఘటించాలని కోరారు. మన రాజ్యాంగంలో రాసుకున్న లౌకికత్వం, ప్రజాస్వామ్యం, సార్వభౌమత్వానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన సాగిస్తూ రాజ్యాంగంలోకి హిందూ మత తత్వ, ఆర్ఎస్ఎస్ భావాలను చొప్పించాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను రాజకీయపక్షాలు, ప్రగతిశీల వాదులు, ఖండించి పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో ఎం నాగేంద్ర, ఎం తులసి, వేల్పుల వసంత, వేల్పుల మణెమ్మ, మాగంటి జమలమ్మ, మాగంటి మారతమ్మ, వేల్పుల చిట్టెమ్మ, వేల్పుల రాజ్యలక్ష్మి, మాగంటి మరియమ్మ, దయామణి, కల్పన సావిత్రమ్మ, నాగరత్నమ్మ తేరేజమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# హైదర్షాకోట్‌లో నూతన బోనాల కమిటీ ఏర్పాటు





బండ్లగూడ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో ఆషాడం బోనాలు సందర్భంగా హైదర్షాకోట్ గ్రామంలో నూతన బోనాల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. బోనాల కమిటీ చైర్మన్ గా చింతల వెంకటేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ లు కడారి రవికాంత్ రెడ్డి, చేవెళ్ల నవీన్ రెడ్డి ఎన్నికవ్వగా , ప్రధాన కార్యదర్శి గా పూర్ణం నర్సింగరావు, జాయింట్ సెక్రటరీ చింతల నర్సింహ, కోశాధికారి సింగీతం దశరథ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఇ సందర్భంగా నూతన బోనాల కమిటీ సభ్యులను సత్కరించిన గ్రామ పెద్దలు. ఇ సందర్భంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, హైదర్షాకోట్ మాజీ కార్పొరేటర్ లు, గ్రామం లోని పెద్దలు పాల్గొన్నారు.

# పుచ్చకాయల వీరభద్రం కుటుంబాని పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, నేటి శుభోదయ : కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబమును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని



చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, మాలోత్ సరి రాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, , భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి





శివయ్య, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్

నేలకొండపల్లి, నేటి శుభోదయ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజెపీయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో డాక్టర్. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం మొక్కలు నాటారు... తొలుత ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గొప్ప రాజకీయ వేత్త అన్నారు. కేంద్రం అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేసేలా పథకాలు ప్రారంభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి, వివరించాలని సూచించారు. మోసపూర్తి హామీలు ఇచ్చి... ప్రజలను మోసం చేసిందని అన్నారు. హామీలు అమలు చేయమంటే.. డైవర్షన్ పాలిటిక్స్ ను చేస్తున్నారని మండిపడ్డారు.



కాంగ్రెస్ కు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక పోరులో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, షేక్ షర్ఫోద్దీన్, బాజా రామకృష్ణ. కొండా హర్ష, కందరబోయిన వెంకటరమణ, కల్యాణం నాగేశ్వరరావు, ఎలిగేటి నరసింహారావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి. జీ. క్రాంతి, గెల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.



## పుప్పాలగూడలో మొహరం కార్యక్రమంలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి.

మణికొండ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) : భిన్న సంస్కృతులకు తెలంగాణ రాష్ట్రం కేరఫ్ అడ్రస్ అని అంటారు. ఆదివారం మొహరం పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ గ్రామంలో ముస్లిం సోదరులు నిర్వహించిన మొహరం పండుగ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొహరం వేడుకల్లో భాగంగా ముస్లిం

## భిన్నత్వంలో ఏకత్వం

సోదర సోదరీమణులకు కార్తీక్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలియపరిచారు. ముస్లింలు మొహరం పండుగ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కార్తిక్ రెడ్డి భిన్న సంస్కృతిలో తెలంగాణ రాష్ట్రం కేరళ అడ్రస్ అని పేర్కొన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అన్న నిదానర్థం తెలంగాణ రాష్ట్రానికే సొంతమని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భిన్న కులాలు భిన్న జాతులు ఒకరికొకరు కలిసికట్టుగా తమ సంస్కృతులను నిర్వహించుకుంటేనే ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించిన పీర్ల ప్రార్థన కార్యక్రమాల్లో కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డిని ముస్లిం సోదరీ సోదరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుప్పాలగూడ ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# మణికొండ బీరప్ప మల్లన్న స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

మణికొండ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ బీరప్ప మల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారి శాఖాంబరి పూజా కార్యక్రమం జరుపబడినది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. తొలి ఏకాదశి కావడంతో పూజలు నిర్వహించేందుకు భక్తులు వివిధ పార్టీల నేతలు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజలో పాల్గొన్న వారు కురుమ సంఘం అధ్యక్షులు సి, బీరప్ప, ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశ్వరరావు, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు ఈ, యాదయ్య, బి, శ్రీరాములు ( పెద్ద ), డి, బాబు, బి, ముత్యాలు, జె, లక్ష్మయ్య, డి, కృష్ణ, బి,శంకర్,బి, ఆంజనేయులు, డి,



లక్ష్మణ్,జి, మల్లేష్,బి,సదానంద్,జె, బిక్షపతి,బి, శివకుమార్,బి, బీరప్ప, చంద్ర ప్రకాష్, కృష్ణ, శ్రవణ్, శ్రీకాంత్, నవీన్, అరవింద్, పాల్గొనడం జరిగింది.

# 8న శ్రీశైలం గేట్లు ఓపెన్



శ్రీశైలం, నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1.88 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కావడంతో అధికారులు గేట్లు తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత నీటిమట్టం 878 అడుగులుగా ఉండగా, పూర్తి సామర్థ్యం 885 అడుగులు. ఈ నేపథ్యంలో జూలై 8, 9 తేదీల్లో క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నారు.

# వన మహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : గడ్డం శేఖర్ యాదవ్

శంషాబాద్ ప్రతినిధి.జులై6(నేటి శుభోదయ) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణంలో సోమవారం నిర్వహించే వన మహొత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కార్యకర్తలు నాయకులకు పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీకీ హరిత వనమాహొస్తవం కర్యక్రమాని రావడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇ నేపథ్యంలో అందరు ఉదయం 8 గంటల వరకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ అలాగే మున్సిపాలిటీలో, ఎస్సీ సెల్, ఎస్టి సెల్, బిసి సెల్, యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యూఐ ,మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయగలరని మా యొక్క విజ్ఞప్తి చేసారు.



# రాజీవ్ స్వగృహ ప్లాట్స్ టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులకు కేటాయించాలి





**ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం తీర్మానం**

**ఖమ్మం జిల్లా టిఎన్‌జిఓస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం**

ఖమ్మం, నేటి శుభోదయ : టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.టిఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో దాదాపు 3500 మంది కి పైగా సభ్యులు ఉన్నారని సగం మందికే ప్లాట్స్ వచ్చాయని రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ నాలుగు బ్లాక్ లు టీఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించాలని సమావేశం తీర్మానించింది. మధ్య తరగతి ఉద్యోగస్తులు టిఎన్‌జిఓలో అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరడం జరిగింది.ప్రభుత్వం టీజీఇజెఏసి నాయకత్వానికి హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని, 57 డిమాండ్లు అమలు చేయడంలో తమ చిత్తశుద్ధిని చాటాలని, పిఆర్సి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తే వాయిదా వేసిన ఉద్యమ కార్యాచరణను తిరిగి పునః ప్రారంభిస్తామని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కమిటీ లో ఖమ్మం జిల్లా నాయకులు గంగవరపు బాల కృష్ణ ,జైపాల్ విజయ్ కుమార్ లకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ జైపాల్ లను జిల్లా కార్యవర్గం సత్కరించి అభినందనలు తెలియజేసింది.అలాగే ఉద్యోగ పదోన్నతి పొందిన పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు నాగరాజు వారిద్దరిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గంగవరపు బాల కృష్ణ, జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు ,బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలు తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీ టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, ఎస్ కే రహీమ్ ఖాన్, వాసాల శ్రీను, బి.నాగలక్ష్మి, మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వీ. సుబ్బమ్మ ఖమ్మం నగర అధ్యక్ష ,కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరా చారి, ఆంజనేయులు, వైరా యూనిట్ అద్యక్ష కార్యద ర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష, కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ , రూరల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్ష ,కార్యదర్శులు కోట రుక్మరావు, నెల్లూరి నాగేశ్వరరావు , యూనిట్ కార్యవర్గ సభ్యులు శ్రావణి, శంకర్ ,రవి, ఫాజిల్, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

# టూటౌన్ సీఐ హనీష్ బాధ్యతల స్వీకరణ



గుడివాడ,జులై6( అజయ్ నారగాని-నేటిశుభోదయ ) : గుడివాడ టూటౌన్ సీఐగా జేఆర్కే హనీష్ పదవి బాధ్యతలు చేపట్టారు. గత ఏడాదిగా సీఐగా పనిచేసిన చిన్ని నాగప్రసాద్ ను ఏలూరు రేంజ్ వీఆర్ కు తరలించారు.విజయవాడ కంట్రోల్ రూమ్లో సీఐగా పనిచేస్తున్న హనీష్ గుడివాడకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా హనీష్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజల సహకారం అవరమని అన్నారు.

## రామయ్య స్వామి ఆశ్రమాన్ని సందర్శించిన ఈవో జీవీ అరవిందా రెడ్డి



నేటి శుభోదయం(ఏపీ బ్యూరోచంద్ర)(కనిగిరి /పామూరు):నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం బసినేనిపల్లి దగ్గరలోని రామస్వామి ఆశ్రమాన్ని సందర్శించి స్వామి ఆశీర్వాదం పొందిన పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవింద రెడ్డి.ఆమె మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో రామస్వామి ఆశ్రమం ఉండడం, రామస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.మెంటా నర సింహారావు, బండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, 6(అజయ్ నారగాని-నేటి శుభోదయ ) : ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో



అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎన్ డిఏ కూటమినేతలు

నేటిశుభోదయ(ఏపీ బ్యూరోచంద్ర) (కనిగిరి /పామూరు) భారత మాజీ ఉప ప్రధాని కీర్తిశేషులు బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పామూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఉన్న జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎన్డీఏ కూటమి నేతలు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయో ధుడు, రాజకీయవేత్త, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి అత్యున్నత సేవలు చేశాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, పాలపర్తి రమణయ్య, సిద్ధవటం తిరుపతయ్య, డోలా శేషాద్రి, నోస్సం నాగేంద్ర చారి, ఎన్ సాంబయ్య, పాలపర్తి రాము, కొండిశెట్టి రమణయ్య, కారం శెట్టి వెంకటస్వామి, బత్తుల సత్యనారాయణ, గుత్తి కొండలరావు, ఎం రమణయ్య, ముబీన మౌలాలి, తోట రవి,



నాగేశ్వరరావు, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, మస్తాన్ బి, గంధం హరి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్యాం ప్రసాద్ జయంతి వేడుకలు

ఏన్కూరు, నేటి శుభోదయం: ఏన్కూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ... ఆనాటి నెహ్రూ ప్రభుత్వం కాలంలో కాశ్మీర్ కు 370 ఆర్టికల్ ద్వారా స్వయం ప్రతిపత్తి ని కల్పించే దేశంలో రెండు విధానాల ను తీసుకువచ్చినందుకు నిరసనగా ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ నహి చలే గా నీ చలేగా అంటూ నినాదించారని ఆయన అన్నారు. వీటికి నిరసనగా మొట్టమొదటిసారిగా ఆనాటి కేంద్ర ప్రభుత్వాని వ్యతిరేకించారన్నారు. ఈ కార్యక్రమంలో



బిజెపి మం డల ప్రధాన కార్యదర్శి పొట్టంపల్లి శ్రీనివాసరావు, వదినేపల్లి దర్గయ్య, కొండ సైదులు,రిటైర్డ్ ఉద్యోగస్తులు బూదూరి శేషయ్య, బాబురావు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ చేయూత : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






కొత్తగూడెం, నేటి శుభోదయ : నిరుపేదలకు కాంగ్రెస్ చేయూత నిచ్చి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామం అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు అని తెలిపారు.రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం అని చెప్పారు.గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు అని తెలిపారు. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం అని తెలిపారు. ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుంది.భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు అని తెలిపారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి అని పొంగులేటి తెలిపారు. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదు అని అన్నారు. మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం అని తెలిపారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది.ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుంది.ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది అని తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ జగ్జీవన్ రామ్ వర్ధంతి



- అంబేద్కర్,జగ్జీవన్ రామ్ చూపిన బాటలోనే పయనిస్తున్నాం
గుడివాడ వైసిపి నాయకులు

గుడివాడ, జులై 6 (అజయ్ నారగాని-నేటిశుభోదయ ) : గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాలను ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంపీపీ పేయ్యల ఆదాం, పార్టీ నాయకులు పాలేటి చంటి, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావు తదితర నాయకులు స్వర్గీయ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి, జోహార్ జగ్జీవన్ రామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. జగ్జీవన్ రామ్, అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతున్నామని నాయకులు పేర్కొన్నారు. దేశ ఉన్నతికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు భరత జాతి ఎన్నటికీ మరవదని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సయ్యద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీ, రూరల్ మండలం అధ్యక్షుడు గంటా శ్రీనివాస్, మెండా చంద్రపాల్, అగస్త్యరాజకృష్ణ మోహన్ ,కోటప్రోలు నాగు, అద్దేపల్లి పురుషోత్తం, పిండి బాలు, కందుల నాగరాజు,తోట రాజేష్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, రెమల్లి నీలాకాంత్, చుండూరి శేఖర్, మూడేళ్ల ఉమా, షేక్ రమీజా, మద్దాలి సురేఖ,మోగసాల రాణి, కలపాల కిరణ్, కొడాలి శివ,గుదే రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి:

- గుడివాడ టిడిపి నాయకులు
- టిడిపి కార్యాలయం (ప్రజా వేదికలో) బాబూ జగ్జీవన్ రామ్....39వ వర్ధంతి కార్యక్రమాలు
- స్వర్గీయ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులులి



గుడివాడ జులై 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : అణగారిన వర్గాల అభ్యున్నతి, సమ సమాజం కోసం బా బూ జగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలు, సేవలు ఎనలేని వని గుడివాడ టిడిపి నాయకులు పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) లో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాలను ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ(నాని), లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్ ,పంద్రాజు సాంబశివరావు, గుత్తా చంటి,వేశపోగు ఇమానుయేల్ తదితర నాయకులు పూలమాలలతోనివాళులర్పించారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూసమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ కొనియాడారు.ఈ క్రమంలో "భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వరాజ్యం కోసం పోరాడిన ఆయన... స్వతంత్ర సాధన అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన మహోన్నతుడన్నారు. దేశంలోని పేద వర్గాలకు దైవసమానులైన అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తామంతా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్,వేశపోగు ఏసోబు, పమిడిముక్కల వంశీ, త్యాగరాజు, గడ్డం ప్రకాష్ దాస్, డొక్కుమాల శ్రీకాం త్, దొండపాటి మహేష్, సూరగని సూరిబాబు, నితీష్, గూడూరు సురేంద్ర,ఐజాక్,కోడూరు ప్రభు, రెడ్డి షణ్ముఖ,సమ్మెట బ్రాహ్మజీ,రాము, అద్దంకి మాణిక్యాలరావు, పాపారావు,పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- ్నం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి
- మెప్మా రిసోర్స్ పర్సన్ కార్మికులకు రూ 26000 వేల వేతనం ఇవ్వాలని



ఇబ్రహీంపట్నం జూలై 6 (నేటి శుభోదయ):ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీం పట్నం మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ మాట్లాడుతు, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26,000 వేలు ఇవ్వాలని ప్రతి కార్మికుల కిపీ ఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, కార్మికులు మరణిస్తే దహనం మట్టి ఖర్చులు రూ 30000వేలుఇవ్వాలని, కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ 16600వేతనం చెల్లించాలని, అందరికీ వారాంతపు సెలవులు ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఉప్మా రిసోర్స్ పర్సన్ వర్కర్స్‌లిఇబ్రహీంపట్నం డ్వాక్రా సంఘాల కోసం పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం 61 జీవో ప్రకారం 26,000 వేలు నిర్ణయించాలని, రెగ్యులర్ గా వేతనాలు వారి వ్యక్తిగత ఖాతాలో వేయాలని, ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సౌకర్యం కల్పించాలని ఆర్పీల సమస్యలపై పరిష్కరించాలని, మున్సిపల్ వర్కర్స్ సమస్య లపై, ఆర్ పి సమస్యలపై ఈ నెల జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సందర్భంగా ఇబ్రహీంపట్నం కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు యాచారం మండల నాయకులు చందు నాయక్ మున్సిపల్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య కార్యదర్శి బండారి ఆలయం భాగ్య పుష్ప అండాలు జంగమ్మ శివ రాజమ్మ సామంత బుగ్గమ్మ కలమ్మ కుమార్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లను సన్మానించిన ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ) ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పాటు కావడం తో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మానస,డాక్టర్ తేజస్వీ కళ ఆధ్వర్యంలో ఖలీల్ వాడి లోని ఓ ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని జరుపుకు న్నారు. ఇందులో భాగంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంగీత, అదేవిధంగా డెంటల్ సర్జన్ డాక్టర్ రహీమున్నీసా వైద్య వృత్తిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంసించారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఐఎస్ఓ డాక్టర్ స్రవంతి,వైష్ణవి, స్ఫూర్తి,నేహా అగర్వాల్,రాధిక గిల్డా,డాక్టర్ రష్మీ,సులోచన,సుజాత పాల్గొన్నారు.

# పదవీ విరమణ అభినందన సభలో పాల్గొన్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు)
39 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ అభినందన సభలో పాల్గొని గండికోట పద్మావతి కి శుభాకాంక్షలు తెలిపిన ఆయుష్ మెడికల్ అధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసిన పద్మావతి కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు, ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు రసూల్, గద్దె సుధాకర్ , ఇండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అభినందన సభలో పాల్గొన్న ఆకు పాటి వెంకటేష్



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు)
39 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ అభినందన సభలో పాల్గొని గండికోట పద్మావతి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పార్టీ వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసిన పద్మావతి కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు, ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు రసూల్, గద్దె సుధాకర్ , ఇండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




## మండల కేంద్రంలో సమ్మె నోటీసును అందజేస్తున్న కార్మిక సంఘాలు

రాథోడ్, బోనకల్, నేటి శుభోదయ జులై 06 :: ఈనెల 9వ తారీకున దేశంలో వివిధ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, ఆరోజు వ్యాపార సంస్థలు బందు చేసి వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని బోనకల్ మండల వివిధ వ్యాపార షాపులకు బోనకల్ మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని అన్ని రంగాల కార్మికులు పడుతున్న ఇబ్బందులను చూసి దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునివ్వడంతో ప్రతి ఒక్కరూ ఈ దేశ వ్యాప్తంగా సమ్మెలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుగులోతు నరేష్, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పచారి, గద్దె రామారావు, ఎస్.కె షీలార్, ఎస్.కె బుజ్జి మేస్త్రి , కొమ్మినేని సీతారాములు, బత్తినేని రాంబాబు తదితరులు సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్లో 10 మందికి లక్షల జరిమానా

## నందివాడ ఎస్. ఐ. కుడిపూడి శ్రీనివాస్



నందివాడ మండల పరిధిలో ఈ నెల లో జరిగిన డ్రంక్ అండ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మందిని అరెస్టు చేయగా నిందితులు ఒక్కొ క్కరికి పదివేల రూపాయల చొప్పున లక్ష రూపాయలు న్యాయస్థానం జరిమానా విధించినట్లు ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై జరిపిన తనిఖీల్లో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్రావు ఆధ్వర్యంలో సిఐ సోమేశ్వరావు పర్య వేక్షణలో ఈనెలలో జరిపిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనా లను నడుపుతున్న 10 మంది వ్యక్తులను కోర్టులో ప్రవేశపెట్టగా 10 వాహనాలపై ఒక్కొక్కరికి 10వేలు చొప్పున రూ.లక్ష జరిమానా విధించినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అని ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో ఎక్కడ ప్రజలకు న్యాయం జరగలేదు..

## మాజీ ఎంపీపీ కృపేష్..

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండించారు



ఇబ్రహీంపట్నం జులై 6 ( నేటి శుభోదయ) ఇబ్రహీంపట్నం కేంద్రంలో లింగం పల్లిడబుల్ బెడ్ రూమ్ లో అప్పటి బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా లబ్ది దారులకు ఎంపీక చేయటం జరిగింది.మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్లు సందర్శించి సౌకర్యాలు కల్పించాలని కోరారు తప్ప ఎలాంటి తప్పుడు మాటలు మాటక్డలేదు.నిన్న కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడిన మాటలు ఖండించిన బి ఆర్ స్ నేతలు..తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి రెడ్డీ కిషన్ రెడ్డి నాయకత్వాన ఇబ్రహీం పట్నం నియోజక వర్గం అభివృద్ధి చెందిందని అన్నారు.ఇబ్రహీంపట్నం కట్ట వెడల్పు చేసి యాక్సిడెంట్లు జరగకుండా చేశారా..మేము గతంలో శంకుస్థాపన చేస్తే ఇప్పుడు మీరు ప్రారంభోత్సవం చేస్తున్నారు తప్ప కొత్త గా నిధులు వచ్చింది తెచ్చింది ఏమి లేదు...

**మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో ఎక్కడ ప్రజలకు న్యాయం జరగలేదు..**

రైతు భరోసా, రైతు బంధు రావడం లేదు.. రుణ మాఫీ ఎక్కడ జరగలేదు. మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వలేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు మల్రెడ్డి రంగారెడ్డికి మంచి రెడ్డి కిషన్ రెడ్డికి నియోజకవర్గంలో ఎంత పేరు ఉందో నియోజకవర్గం తెలుసు అన్నారు ఇబ్రహీంపట్నం గ్రామ కార్యాలయంలో ఎవరు అందుబాటులో ఉన్నారు ప్రజలకు తెలుసు ఎమ్మెల్యే బాగోతం 18 నెలల్లోనే మొత్తం అర్థమైంది ఇప్పటికైనా మల్రెడ్డి రంగారెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు అని ఖబర్దార్ అని విఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు

# మంత్రి పొంగులేటి ఇలాకా లో అన్ని అక్రమాలే - సెలవు రోజు గుట్టుగా

**చెరువు మట్టి మాఫియా**

**జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు**

**కూసుమంచి గంగాదేవి చెర్వులో భారీగా తవ్వుతున్న వైనం**

**చెరువులలో మట్టి దోపిడీకి అధికారుల సంపూర్ణ సహకారమా ?**

**మీకెంత వారికెంత అంటున్న ప్రజలు**

**సామాన్యులకు ఇలాగే సహకరిస్తారా?**

**అనుమతులు ఎక్కడికి, రవాణా చేసేది ఎక్కడికి?**





ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలం తోపాటు, ఖమ్మం నగరంలో గల 59, 60 డివిజన్ లో అనేక చోట్ల అక్రమాలకు అడ్డుకట్ట వేసే నాధుడే కనిపించడం లేదు. అయా ఏరియాలో మట్టి, ఇసుక, రేషన్ బియ్యం లాంటి దందాలు మరింత జరుగుతున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి అధికారులది. మట్టి మాఫియా యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కరువైందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఆదివారం అధికారులకు సెలవు అయితే మాకు మాత్రం పండుగ అన్నట్లుగా, ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను, చెరువు మట్టి మాఫియా యదేచ్ఛగా మట్టిని తోలి సొమ్ము చేసుకుంటున్నారు. పాలేరు నియోజకవర్గంలో గల అన్ని మండలాల్లో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక నాయకులు అండదండలతో అక్రమ మట్టి తవ్వకాలకు తెర లేపారు. యథేచ్ఛగా చెరువు మట్టి తవ్వి అడ్డంగా దోచు కుంటున్నారు. కూసుమంచి మండలంలో ఈ మట్టిలో దందా జోరుగా సాగుతోంది. ప్రధానంగా కూసుమంచి మండలంలోనే జోరుగా సాగుతోంది. గ్రామంలో ఉన్న గంగాదేవి చెరువు నుంచి భారీ యంత్రాలతో ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఈ తవ్వకాలు రెయ్యింబవళ్ళు కొనసాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా మరోవైపు రేషన్ బియ్యం, ఇసుక తరలింపు కూడా రాత్రి, పగలు అనే తేడా లేకుండా యదేచ్ఛగా తరలిస్తున్నారు. పలువురు మాకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం లో పనిచేస్తున్న పలువురి ప్రముఖుల అండదండలతోనే కొనసాగింపు జరుగుతుంది అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# గుంటూరులో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ప్రారంభించిన దేగల. ప్రభాకర్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం)

## ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్

పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ అద్వర్యం లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. ఆదివారం గోరంట్ల రామాలయం వద్ద ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిధిగా ఎపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ హాజరై శిభిరాన్ని ప్రారంభించారు. ఈ మెగా ఉచిత వైద్య శిభిరం లో సుమారు 430 మంది ప్రజలు వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గోరంట్ల వాస్తవ్యులైన డాక్టర్ జల్లేపల్లి తేజస్వి పేదలకు సేవ చేయాలనే గొప్ప ఉద్దేశంతో ఈ క్యాంప్ నిర్వహించారని తెలిపారు. సాధారణంగా ఓపి ఫీజు కనీసం వెయ్యి రూపాయల వరకు ఉండే హాస్పిటల్స్ ఉన్న ఈ కాలంలో, ప్రైమ్ హాస్పిటల్ ద్వారా ఈ శిబిరం ద్వారా ఉచితంగా డయాగ్నోసిస్, ఈసీజీ, మెడిసిన్ వంటి సేవలు అందించబడుతున్నాయన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ జల్లేపల్లి తేజస్వి మాట్లాడుతూ ఈ రోజు శిబిరంలో గుండె సంబంధిత ఈసీజీ, 2Dఎకో వంటి టెస్టులు ఉచితంగా చేస్తున్నామన్నారు. 2D ఎకో టెస్ట్ బయట కనీసం 2000 రూపాయల ఖర్చుతో చేస్తారు, కానీ ఇక్కడ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు. బ్లడ్ టెస్టులు కూడా చేస్తున్నా మన్నారు. ప్రతి వందమందిలో పదిమందికి హార్ట్ జబ్బులు వస్తున్న నేపథ్యంలో, ముందస్తుగా టెస్టులు చేయించడం అత్యంత అవసరం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, నూకవరపు బాలాజీ, ఎర్రంశెట్టి వేణు, రాజేష్ తదితరులు సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జల్లేపల్లి తేజస్వి, కాసుల సాయి రాజశేఖర్, చెరుకూరి జగదీష్, బడుగు పవన్ కుమార్, గుంటుపల్లి నవీన్, జి.మాధవిలత, పేరం కుప్పుస్వామి, నాయకులూ యర్రగోపు నాగేశ్వరరావు, ఘంటసాల శేఖర్, వై.శ్రీను, యం.బాలు, రాగం సదాశివరావు, బొక్కిసం శివరాం, మేకల బాబురావు, పొన్నెగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శాంతాబాయి కుటుంబానికి తోడ్పాటు

## వృద్ధురాలి దైన్య స్థితిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సీ.ఎం ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందించేలా ఏర్పాట్లు**

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతాబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతాబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ కోణంలో స్పందిస్తూ, శాంతాబాయి కుటుం బానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని అన్నారు. ప్రభుత్వం తరపున శాంతాబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకు వస్తే, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్ పల్లి మండలం రాంపూర్ లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి, తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే, స్థానికంగానే వారికి అవసరమైన సదుపాయాలు, సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

# ప్రపంచ క్రీడల్లో సత్తా చాటిన జిల్లా పోలీస్

**వరల్డ్ పోలీస్ గేమ్స్ లో మొహమ్మద్ బాబాకు బ్రాంజ్ మెడల్**






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)

వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ బాబా షాట్ పుట్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశంలోని బర్మింగ్ హమ్ అలభామాలో నిర్వహిస్తున్న - 2025 పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో భాగంగా 35 ఏళ్ల పై కేటగిరిలో ఆయన ప్రాతినిధ్యం వహించాడు. అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మెడల్ ను సొంతం చేసుకున్నాడు. కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో ఆయన విధులు నిర్వర్తిస్తూ ప్రపంచ పోలీసు క్రీడల్లో ప్రాతినిధ్యం వహించి మెడల్ సాధించడం పట్ల పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ల ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లుగా సుజాత, స్రవంతి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)

సమాజ సేవా కార్యక్రమాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఇన్నర్ వీల్ క్లబ్ ల ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్లుగా సుజాత పాండు, డాక్టర్ స్రవంతి చిద్రవార్ ఎన్నికయ్యారు. ఇదివరకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలుగా సుజాత పాండు, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలుగా డాక్టర్ స్రవంతి వ్యవహరించారు. అయితే వీరు ఈ ఏడాదికి గాను నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు క్లబ్ ల బలోపేతానికి సలహా సూచనలను ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వీరు తమ క్లబ్ ల ఫ్లాగ్ లను ఎక్స్ఛేంజ్ చేసుకున్నారు. నూతనంగా ఐఎస్ఓలుగా ఎన్నికైన వీరిని క్లబ్ సభ్యులు అభినందించారు.


# ఇది మీది, మాది మంచి ఉమ్మడి ప్రభుత్వం





**సుపరిపాలనలో- తొలి అడుగుకు విశేష స్పందన**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ :::

ఇది మీది, మాది మంచి ఉమ్మడి ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారద్యంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, అవి ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజల నుంచి తెలుసుకునేందుకే ఇంటింటికి వస్తున్నామని, ప్రజల నుంచి విశేష స్పందన ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల పరిధిలోని పోతిరెడ్డిపాడు గ్రామంలో సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పల్లె తిరుమలమ్మతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో 80 శాతం నెరవేర్చామని, విజనరీ లీడర్, సీఎం చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా ఉండేందుకే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంటింటికి వస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అందని వారికి కూడా న్యాయం చేసేందుకు ఇంటింటి కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న ప్రజలు సీఎం చంద్రబాబును, ఉమ్మడి ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని అన్నారు. పోతిరెడ్డిపాడులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురు రమేష్, గ్రామ సర్పంచ్ పల్లె తిరుమలమ్మ, టీడీపీ నాయకులు పల్లె శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డికి సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)

ఎడపల్లి మండలంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డికి గురువారం గ్రామస్థులు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఇటీవల జరిగిన బదిలీల్లో వీఆర్‌కు వెళ్లిన ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డి శాంతిభద్రతల పరిరక్షణలో చేసిన కృషి ప్రశంసనీయమని గ్రామస్థులు కొనియాడారు. ఆయన సేవలకు గుర్తుగా గ్రామస్థులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డి ప్రజలతో మమేకమై పనిచేసి, మండలంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారని ఈసందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, రెడ్‌క్రాస్ మండల అధ్యక్షుడు మల్లెపూల శ్రీనివాస్, శివ చైతన్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ఎడపల్లి ఎస్సైగా ముత్యాల రమ బాధ్యతలు స్వీకరణ...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)

ఎడపల్లి మండల నూతన ఎస్సైగా ముత్యాల రమ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా ఎస్సై రమ తెలిపారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని వీఆర్ లో ఉన్న ముత్యాల రమ బదిలీపై ఎడపల్లికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వంశీ కృష్ణారెడ్డిని నిజామాబాద్ వీఆర్‌కు బదిలీ చేశారు.

# ప్రజలంత సుఖ సంతోషలతో ఉండాలి :

**నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్**



నేటి శుభోదయ దినపత్రిక శంషాబాద్

లితొలి ఏకాదశి పండుగ సందర్భంగా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామం లో శ్రీ చిన్న జీయర్ దేవాలయం లో ఆదివారం ఉదయం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు తో కలిసి స్వామి వారికి ప్రతీయ్యక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాల తో ఉండాలని మరియు వర్షాలు బాగా కురిసి వ్యవసాయం పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారిని వేడుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ దంపతులు ఆనేగౌని స్వరూప నరసింహ గౌడ్ మరియు నర్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంపతులు ఆనేగౌని శ్రీవాణి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు అందుకున్న విజయానంద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 6(నేటి శుభోదయ)
జేసీఐ అలుమ్ని క్లబ్ ద్వారా అందించిన ఉత్తమ సేవలకు గానూ నిజామాబాదు నగరానికి చెందిన జిల్కర్ విజయానంద్ కు ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు దక్కింది.విశాఖపట్నంలోని కాకతీయ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్స్ సౌత్ కార్నివాల్ లో 2 తెలుగు రాష్ట్రాలతో పాటు 14 రాష్ట్రాలకు చెందిన 18 క్లబ్బులు పాల్గొన్నాయి. తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలతో కూడిన జెసిఐ అలుమ్ని క్లబ్ ఇండియా 12వ జోన్ కు వైస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నవిజయానంద్ కు ఉత్తమ జోన్ వైస్ చైర్మన్ గా జేసీఐ ఇండియా అలుమ్ని క్లబ్ నేషనల్ చైర్మన్ అంజలి బాత్ర గుప్తా,నేషనల్ వైస్ చైర్మన్ జై కుమార్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లో నేషనల్ వైస్ చైర్మన్ మనోజ్ టక్కర్, నేషనల్ కోఆర్డినేటర్ జి.వి.ఎన్.రాజు,జోన్ వైస్ చైర్మన్ లు నవీన్,మహేష్,శ్రీనివాస్, జోన్ అధికారులు వినయ్, చైతన్య, సంతోష్ పాల్గొన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న థాక్రే సోదరులు**

**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**

**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**

ముంబై, : మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ థాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ థాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. థాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

- **చర్చలే ప్రెస్ క్లబ్‌లో పెడతారా**
- **కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్**
- **బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి**

హైదరాబాద్,జూలై6 : తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్ధంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్ధంగా లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలించారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు... మీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క**



హైదరాబాద్,జూలై :కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ–ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ–ఆర్ కు అర్థం కానట్లు– ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు– చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷–లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు





**నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ**

**రూ 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు**

**ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**





ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ : నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు. తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు.

10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేలహొరూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు.హభూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునీ గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

**ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు**

హైదరాబాద్,జూలై5(ఆర్ఎన్ఎ):దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా


హైదరాబాద్,జూలై6 : ఉస్మానియా యూనివర్సిటీ– పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు– గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు– చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు– ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ ÷ఔ.÷ఎపశశ.శ–. లో చూసుకోవాలని సూచించారు.

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

**వరుసగా ఢీకొన్న బస్సులు**

శ్రీనగర్,జూలై5(ఆర్ఎన్ఎ): అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు–చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు– చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు– బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు– జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:(నేటి శుభోదయ):సిరికొండ మండల కేంద్రంలో గల పీయం శ్రీతెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ఐటీలో సీటు సాధించారు.శుక్రవారం విడుదలైనటువంటి ఆర్జియుకెటి బాసర ఫలితాలలో నిత్యశ్రీ, నందిని, హర్షిత,అక్షయ,బిందు వర్ధిని, స్నేహ, ప్రసన్న కుమార్ లు సీటు సాధించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విదంగా సిరికొండ చరిత్రలో ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీటు సాధించడం ఇదే ప్రథమం కావడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో అన్ని గ్రామాల ప్రజలను ఉద్దేశించి అత్యున్నత ప్రమాణాలతో మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ను నెలకొల్పడం జరిగింది.కావున అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చూడాలని నేడు ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటుగా బీటెక్ లో ఉచిత విద్య అందుతుందని అలాగే ట్రిపు ల్ ఐటీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రత్యేకమై న కేటగిరీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువ లభిస్తాయని. ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలుంటాయని తల్లిదండ్రులు ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలల అపోహ వదిలివేసి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని ,ఇంకో అడుగు ముందుకు వేసి నేటి పోటీ ప్రపంచానికి తగినట్టుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించి విద్యార్థులకు ఇంకా ఎన్నో విజయాల సాధనలో విద్యార్థులకు తోడుగా ఉండి వారి తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చడంలో భాగస్వాముల మవుతామని ప్రైవేట్ పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



విజయవాడ, జులై 5 (అజయ్నారగాని -నేటి శుభోదయ ) రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండల రంగన్నగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రావ్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏడాది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీని 13 నుంచి 11 శాతాన్ని తగ్గించటంతోపాటు స్త్రీ నిధి ద్వారా రూ.4,500 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు, గంజాయి రవాణా అరికట్టేందుకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అందించినట్లు యార్లగడ్డ వివరించారు. ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.కోడూరుపాడు గ్రామంలో వేర్వేరు ప్రమాధాల్లో గాయపడిన అర్నేపల్లి సూరిబాబు, చందు సూర్యనారాయణలను, ప్రమాదం నుండి కోలుకున్న వీర్ల బసవేశ్వరరావు లను యార్లగడ్డ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసుకుర్తి రంగా మణి ఎంపీటీసీ సభ్యులు పూసులూరు లక్ష్మి నారాయణ, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దయ్యాల రాజేశ్వరావు, పుట్టా సురేష్, ముల్పూరు సాయి కళ్యాణి, మాదేపల్లి రామ, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పల్లగాని విరా ఆంజనియాలు, కాసుకుర్తి వేణు బాబు, కనికెళ్లి శేషగిరి రావు, చిలకపాటి శ్రీనివాసరావు, వేణిగళ్ల జ్ఞాన శేఖర్, చిన్నలా చిన్న, కాటూరి విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే



- పాఠశాల సమీపంలో ఇలా
- కాలు తీసి బయట పెట్టలేని పరిస్థితి
- గుంతల్లో మురుగునీరు
- పారిశుధ్యం క్షినిస్తే వ్యాధులు ప్రభలే ప్రమాదం

**పట్టించుకోని, పాలకులు**

తిరుమలాయ పాలెం, నేటి శుభోదయ : కురిసింది మోస్తరు వానే.. రోడ్లన్నీ రొచ్చురొచ్చుగా తయారయ్యాయి. తిరుమలా యపాలెం మండలం కాకరవాయి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల సమీపంలోని రోడ్లు చిన్న పాటి వర్షానికి బురదమయం అయ్యాయి. దీంతో గ్రామస్థులు, వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్లల్లోని ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే ఎక్కడ కాలు జారి పడి పోతామోనని వణికిపోతున్నారు. ప్రధానంగా చిన్న పిల్లలు, వృద్ధులు నానా తంటాలు పడుతున్నారు. ఇసుక ట్రాక్టర్లు రోడ్డుపై ప్రయాణించడంతో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి.వర్షాల సమయంలో ఆ గుంతల్లో నీరు నిలిచి పోవటంతోపాటు వాహనాలు వచ్చినపుడు ఆ గుంతల్లో మురుగు నీరు పాదచారులపై పడి పలు అవస్థలు పడుతున్నారు.రాత్రివేళల్లో వాహనదారులు కూడా ఆ గుంటల్లో పడి గాయాల పాలవుతున్నారు.కనీసం పంచాయతీ అధికారులు గానీ, మండల స్థాయి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు విమర్శిస్తు న్నారు.పారిశుధ్యం అధ్వానంగా మారడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ ఉండటంతో భయాందోళనకు గురవుతున్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన గీతాంజలి విద్యార్థి



ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లో గల గీతాంజలి పాఠశాల విద్యార్థి డి బింధుప్రియ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. శుక్రవారం ప్రకటించిన ఆర్ జేయు కోటి ఫలితాల్లో డి బింధుప్రియ ఎంపికైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో భాగంగా పీయూసీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు పదో తరగతి మార్కుల ఆధా రంగా ఎంపిక చేశారు. ఏప్రిల్ నెలలో ప్రకటించిన 10 వ తరగతి ఫలితాల్లో డి బింధుప్రియ 590 మార్కులు సాధిం చింది. ఎంపికైన డి బింధుప్రియ ను శనివారం స్కూల్ ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ టివి అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# డొంకేశ్వర్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు 27 మందికి బాసర ఐఐఐటిలో సీట్లు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : చిలుక విజయకుమార్: జులై 6(నేటి శుభోదయ)

డొంకేశ్వర్ మండల కేంద్రంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు బాసరలో గల త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు.శుక్రవారం విడుదలైనటువంటి ఆర్ జి యు కె టి బాసర ఫలితాలలో 19 మంది అమ్మాయిలు,8 గురు అబ్బాయిలకు సీట్లు వచ్చాయి.ముని పెన్నడూ లేని విధంగా డొంకేశ్వర్ చరిత్రలో బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు రావడం ఇదే ప్రథమం కావడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల ప్రజలను ఉద్దేశించి అత్యున్నత ప్రమాణాలతో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నది అని అన్నారు. కావున అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చూడాలని నేడు త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటుగా బీటెక్లో ఉచిత విద్య అందుతుందని అంతేకాకుండా త్రిబుల్ ఐటీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి కేటగిరీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఇప్పటికైనా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను కాకుండా గవర్నమెంట్ స్కూళ్లలో మంచి విద్యాబోధన అందుతుందని గుర్తించాలని అన్నారు.ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని ఇంకో అడుగు ముందుకు వేసి నేటి పోటీ ప్రపంచానికి తగినట్లుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించి విద్యార్థులకు ఇంకా ఎన్నో విజయాల సాధనలో విద్యార్థులకు తోడుగా ఉండి వారి తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చడంలో భాగస్వామ్యం అవుతామని "ప్రైవేట్ పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలు ముద్దు" అని ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ అన్నారు. పిల్లలు ఇంతటి నైపుణ్యాన్ని కనబరచడానికి తోడ్పడినటువంటి మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను,ఉపాధ్యాయులను గ్రామ అభివృద్ధి కమిటీ, ప్రజలు,తల్లిదండ్రులు అభినందించారు.

# అర్జీ 3జిఎం నరేంద్ర సుధాకర్రావుకు వినతిపత్రం

- పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్



మంథని /రామగిరి, జూలై-05 (నేటిశుభోదయ):మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో కార్మికుల నివాసంగా ఉన్న టీ2 క్వాటర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పైభాగం కూలిపోయి బిచ్చులు గదులలో పడిపోతుండటంతో, అక్కడ నివసిస్తున్న సింగరేణి కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని, పన్నూర్ గ్రామ పంచాయతీ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ శనివారం సింగరేణి ఆర్జీ-3 ఏరియా జీఎం కార్యాలయం లో జీఎం నరేంద్ర సుధాకార్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే టీ2 క్వాటర్స్ కు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అందజేసిన వినతి పత్రం లో బిల్డింగ్ పైభాగం పూర్తిగా సరిగా లేక, పైభాగం విరిగి ఇండ్లలోకి పడిపోతుండటంతో కార్మికులు భయంతో జీవిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు తగిన మరమ్మత్తులు చేపట్టాలని ఆయన వినతి పత్రం లో పేర్కొన్నారు . కార్మికుల సౌకర్యం కోసం ఎప్పటికప్పుడు అధికారులు చూడాల్సిన అవసరం ఉందని, ఈ వినతి పత్రం తో అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జులై 9న దేశావ్యాప్త సమ్మె


- ట్రేడ్ యూనియన్ సెంటర్ అప్ ఇండియా(టియుసిఐ)జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రమేష్ పిలుపు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ)

జులై 9దేశావ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని,ట్రేడ్ యూనియన్ సెంటర్ అప్ ఇండియా (టియుసిఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రమేష్ కార్మికవర్గానికి పిలుపును ఇచ్చారు.శనివారం ధర్పల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మె పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందన్నారు.మోడీ కార్మికులకు సమ్మెహక్కుకూడా లేకుండా చేశాడు అ న్నారు. అదాని అంబానీలకు సర్వం ధారా దత్తం చేసి కార్మికులను బలి పశువులు చేశారన్నారు. ప్రస్తుతం కార్మిక వర్గం ఐక్యమై పోరాడితే తప్ప తమ హక్కులను కాపా డుకోలేమన్నారు.11 గంటల పని దినాలు తెచ్చి కార్మికులపై నేను భారం వేశారన్నారు.ఎనిమిది గంటల పని దినంకై పోరాడిన చరిత్ర కార్మికులదని కార్మికుల హక్కులను కాలరాశి ఇలా కట్టు బానిసలు చేశారన్నారు.కార్మిక వర్గానికి పోరాటమే తప్ప మరో మార్గం లేదన్నారు.పోస్టర్స్ ఆవిష్కరణ కార్య క్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. రాజేశ్వర్,నాయకులు భోజన్న,జగన్,సాయినాథ్, రాజేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


# పోలీసులు ముందే కుప్పి గంతులా..



- **ఓ చెక్పోస్ట్ పెట్టి.. వాహన తనిఖీలు**
- **బండి మొత్తం పైనాపిల్ బుట్టలు**
- **లోతుగా తనిఖీ చేయగా గంజాయి**

విజయవాడ, అమరావతి, నేటి శుభోదయ : గంజాయి,మత్తుపదార్థాలు యువత దరికి చేరకుండా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఎన్ని కఠిన చర్యలు తీసుకుం టున్నప్పటికీ కేటుగాళ్లు తెలివిమీరిపోయి. పుష్ప స్టైల్లో యదేచ్ఛగా అక్రమ దందాను రాష్ట్ర సరిహద్దులు దాటిం చేస్తున్నారు.ఈ క్రమంలోనే తాజాగా గంజాయిని అక్రమ రవాణా చేస్తోన్న ఓ ముఠాను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు పోలీసులు. పైకి పండ్ల బుట్టలను చూపించి ఖాకీలను బురిడీ కొట్టించాలనుకున్నారు.విజయవాడ బోర్డర్ ప్రాంతంలో ఓ చెక్పోస్ట్ పెట్టి.. వాహన తనిఖీలు చేస్తోన్న టాస్క్ఫోర్స్ అధికారులు. అటుగా వచ్చే ఒక ఆటో మీద అనుమానం వేసిం ది. దాన్ని ఆపి చెక్ చేయగా బండి మొత్తం పైనాపిల్ బుట్టలు కనిపించాయ్. అయితే ఆ వాహనాన్ని నడిపే వ్యక్తుల వాలకం కొంచెం తేడాగా ఉండటంతో లోతుగా తనిఖీ చేయగా గంజాయి వాసన గుప్పుమంది. నిందితుల నుంచి 180 కేజీల గంజాయి ప్యాకెట్లను, మూడు మొబైల్స్, గంజాయి తరలింపునకు ఉపయోగించిన ఆటోను టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు.ఈ ఘటనలో అడ్డంగా బుక్ అయిన ము గ్గురు వ్యక్తుల్లో ఇద్దరు తూర్పుగోదావరి జిల్లా గోకవరం చెందినవారనిమరో వ్యక్తి అల్లూరి జిల్లా ధారకొండకు చెందిన అతడని పోలీసులు తెలిపారు. ఏజెన్సీ వైజాగ్ ప్రాంతం నుంచి ఫైన్ ఆపిల్తో పాటు గంజాయిని కొనుగోలు చేసి దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో దాచినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అటు నిందితులలో ఒకరు గోకవరం పోలీస్ స్టేషన్ ఆనుకుని ఉన్న ఫ్రూట్స్ స్టాల్ వ్యాపారిగా అధికారులు కనిపెట్టారు. కాగా, ఈ ఘటనపై ముగ్గురు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ భూములు అక్రమ తవ్వకాలు



- సమాచారం ఇచ్చిన పట్టుకొని రెవిన్యూ గిరిధవార్?
- మట్టి మాఫియా రెవెన్యూ అధికారులు మొలకత్
- దమ్మపేట రెవెన్యూ కార్యాలయంలో తవ్వకాలపై ఒప్పందాలు?
- అక్రమాలపై నిఘా పెట్టాలంటున్న ప్రజలు

ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలోని అర్ధరాత్రి నుండి దర్జాగా అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు భారిస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇట్టి సమాచారాన్ని రెవెన్యూ శాఖకు ఇవ్వటం తదుపరి వారి మరల మట్టి మాఫియా కి అందించటం వారు సంఘటన ప్రదేశము నుండి యంత్రాలను తరలించటం సర్వసాధా రణమైంది. అంతేకాకుండా మండలంలోని మట్టి తోలకాలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని కొందరు అధికారులతో ఒప్పందాలు కుదుర్చుకోవడంతో మట్టి దొంగలను అరికట్టలేకపోతున్నారని తెలుస్తుంది. అంతేకాకుండా మందలపల్లి దమ్మపేట వంటి ప్రాంతాలకు చెందిన మట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు ముందుగానే మలాకత్ కావడంతో ఇటువంటి పరిస్థితి దాపరిస్తుందని తేటతెల్లమవుతుంది. కాకుండా ఎర్ర మట్టి నర్సరీలకు తరలించి కోట్ల రూపాయల వ్యాపారాలను కొందరు చేస్తున్నారని దీనికోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అర్ధరాత్రి నుండి అక్రమంగా ప్రభుత్వ భూములలో జెసిపిల యంత్రాలతో ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగించటం ఎవరన్నా ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇళ్ల కని సమా ధానం చెప్పటం దినచర్యగా మారుతున్నట్లు తెలుస్తుంది. నర్సరీలోని మొక్కలకు ఎర్రమట్టి ప్రధానం రావటంతో ఇటు వంటి దందాను కొనసాగించడంతో అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించటం దీనిపై ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు. ప్రభుత్వం మారిన అధికారులు తీరు మాత్రం మారడం లేదని కోట్ల రూపాయల ఎర్ర మట్టి ఇతర ప్రాంతాలకు ఎగుమతి పేరుతో తరలించి కొందరు గిరిజనేతరులు కోట్లు గడిస్తున్నారని దీనిని అరికట్టాల్సిన శాఖ పట్టీ పట్టనట్లుగా వ్యవహరించటం పై సర్వత్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. విషయాన్ని కొందరు మీడియా మిత్రులు అక్రమ మట్టి తవ్వకాల సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు చేరవేయడంతో ముందుగా సిబ్బంది మట్టి మాఫియా కి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వటం వారు అక్కడి నుంచి తొలగిపోవడం నిత్యం జరుగుతున్న సంఘటనలే! రెవెన్యూ కార్యాలయంలోని కొందరు అధికారులు సంవత్సరాల కొద్ది బదిలీలు లేకపోవడం కార్యాలయంలోని దిష్టవేసి ఉండటంతో మట్టి మాఫియాతో సత్య సంబంధాలు భారీ స్థాయిలో ఏర్పాటు చేసుకోవటం వల్ల ఏ అధికారి వచ్చిన మాఫియా తమ పనులను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని మండలంలో ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అధికారులను తక్షణమే బదిలీ చేస్తే మట్టి మాఫియా ఆగడాలు కొంతమేరకు నిషేధించబడతాయని అలాగే సమాచారం ఇచ్చిన వెంటనే స్పందిస్తే జెసిపిలు మరియు ట్రాక్టర్లు పట్టుబడే అవకాశం ఉన్నప్పటికీ స్థానిక రెవెన్యూ గిరిధవార్ పై స్థాయి అధికారికి పారిపోయారని చెప్పటం ప్రశ్నార్థకంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఈ విషయంపై స్థానిక రెవెన్యూ తాసిల్దార్ భగవాన్ రెడ్డి ని చరవాణి ద్వారా సమాచారం అడగగా ఎర్రమట్టి తోలకాల సంఘటన స్థలానికి మా అధికారి అయిన గిరిధావార్ చేరుకోగా జెసిపిలు ట్రాక్టర్లు మారిపోవటం జరిగిందని మా అధికారితో పాటు స్థానిక పోలీస్ కానిస్టేబుల్ సైతం వెళ్లారని దీనిపై స్టేషన్ నందు అక్రమ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేయడం జరిగిందని రాబోయే కాలంలో ఇలాంటి అక్రమాల తవ్వకాలపై పూర్తిగా నిషేధం జరిపిస్తామని తెలపడం జరిగింది.

# 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## ఎస్ కె ఎం రాష్ట్ర కన్వీనర్ వి.ప్రభాకర్ నాయకులు పెద్ది వెంకట్ రాములు కార్మిక కర్షక లోకానికి పిలుపు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:జులై 6(నేటి శుభోదయ) జూలై 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా శాఖ సమావేశం.5 జూలై రోజున నీలం రామచంద్రయ్య భవన్ లో కామ్రేడ్ సాయి రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎస్ కె ఎం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి.ప్రభాకర్,నాయకులు పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ సర్కార్ తమ ఎన్నికల వాగ్దానంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా నడిచే విధంగా తమ విధానాలు రూపొందిస్తామని రైతులకు రెం డింతల ఆదాయం తెచ్చి పెడతా నని,వ్యవసాయ కూలీ లను కాపాడతానని మరోవైపు కార్మిక వర్గానికి అనేక వరాలను కురిపించే అధికారం రావడం జరిగిందని అధికారులకు వచ్చిన బిజెపి ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు.వ్యవసాయ రంగాన్ని ఆదానీ అంబానీలకు కట్టబెట్టే విధంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతు పోరాటాలకు తల వగ్గి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఎమ్మెస్ పి గ్యారెంటీ చట్టా న్ని,రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను తుంగలో తొక్కారని గుర్తు చేశారు.అంతేకాకుండా తెల్ల దొరల కాలంలోనేపోరాటాలు చేసిన సాధించుకున్న కార్మిక హక్కులను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి చట్టాలను రద్దు చేసిందని ఎనిమిది గంటల పనిస్థానంలో 12 గంటల ను తిరిగి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకించడానికి అనేకసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు, రైతు పోరాటాలు జరిగినాయి అని గుర్తు చేశారు.వ్యవసాయంలో యంత్ర పరికరాలప్రవేశంతో పని దినాలు తగ్గడంతో పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం తో పనులు కల్పిస్తు న్నారు. కానీ మోడీ సర్కార్ ఉపాధి చట్టన్నీనీరు గార్చే ప్ర యత్నం చేస్తుందని,దీనికి బడ్జెట్ పెంచాలని,దినసరి వేత నం 600లు, సంవత్సరంలో 200 దినాలు పని కల్పించాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, రైతాంగ ఆత్మహత్యల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్తో జరిగే జులై 9న గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బి దేవారం, సాయి రెడ్డి,బొంబాయి గంగారాం, గంగాధర్,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం

అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం

తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా



రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాథ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.

# CINEMA



# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..




సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

## భారీ స్థాయిలో విడుదలకు వార్-2 సిద్ధం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడుర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బ్జడెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమా రిలీజ్ కు భారీ ఏర్పాట్లు చేస్తుంది యష్ రాజ్ ఫిల్మ్స్. ఇండియన్ సినిమా హిస్టరీలోనే జరగనటువంటి రీతిలో రిలీజ్ కు ఎ÷-లాన్ చేస్తున్నారట. వినిపిస్తున్న సమాచారం ప్రకారం వార్2 ను ఇండియా వైడ్ గా సుమారు 9,000 స్క్రీన్స్ లో రిలీజ్ చేసేలా ఎ÷-లాన్ చేస్తున్నారట. అదే జరిగితే ఇది ఓ హిస్టరీ అనే చెప్పాలి. ఇప్పటి వరకు అత్యధిక స్క్రీన్స్ లో రిలీజ్ అయిన ఇండియాన్ సినిమాల లిస్ట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన రోబో 2.క్ష మొత్తం 7,500 స్క్రీన్స్ పేరిట ఉంది. ఇప్పుడు దాన్ని బీట్ చేయబోతుంది వార్ 2. ఇటు తెలుగు స్టేట్స్ లోను వార్ 2 రిలీజ్ కు భారీ ఏర్పాట్లు జారుతున్నాయి. ఈ సినిమా రైట్స్ ను సితార నాగవంశీ రూ. 90 కోట్లకు కొనుగోలు చేసారు. ఇంతటి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న వార్ 2 ఎంతటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహా అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్కీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.



## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్



టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్న ట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకిలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.

# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్

కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా



కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

## రాజాసాబ్ ముగింపులో ప్రభాస్



కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620